

# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల


మంగళవారం 11, ఫిబ్రవరి 2025 16 పేజీలు

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్స్



9లో.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




# బిఫారం ఇవ్వని బీఆర్ఎస్ పార్టీ

## బీఆర్ఎస్ ఆంతర్యమేమిటి..?

గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీ చేసిన వ్యక్తి ఓటమి పాలయ్యాడు.. నాడు ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేఖత తోనే ఓటమి పాలైనట్లు కూడా జిల్లాలో చర్చ కొనసాగింది... అప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించాడు.. అయితే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి పట్టభద్రుల పట్టం కడితే ,ఇప్పుడు ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉండగా ప్రతిపక్షంలో బిఆర్ యస్ పార్టీ ఉంది... అయితే ఈ అవకాశాన్ని బిఆర్ఎస్ పార్టీ ఎందుకు ఉపయోగించు కోవడం లేదు అనే విమర్శలు లేకపోలేదు.. అసలు బిఆర్ఎస్ ఆంతర్యమేమిటి అభ్యర్థులను ఎందుకు ప్రకటించలేదనే సందేహాలు సామాన్యుడి దగ్గరి నుంచి రాజకీయ విశ్లేషకుల వరకు ఉత్పన్నం అవుతున్నాయి.. లేక ఈ ఎన్నికల ఎఫెక్ట్ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం పడుతుంది అని భావించి,పోటీలో ఎవరిని నిలుపలేదా అనే ప్రశ్నలకు ఆ పార్టీ అధిష్టానమే సమాధానం చెప్పాలి మరి..రాబోయే రోజుల్లో మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు నిలుపుకోవాలి..మరి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు కావచ్చు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..సోమవారం నామినేషన్ల పర్వం కూడా ముగిసింది..

2వ పేజీలో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** పట్టభద్రుల మెదళ్ళలో అనేక ప్రశ్నలు, సందేహాలు బిఆర్ఎస్ పార్టీ వైఖరిపై వ్యక్తం అవుతున్నాయి... అసలు వారి వ్యూహం ఏమిటి... ఏ పార్టీతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎవరిని ఎందుకు ప్రకటించలేదు, బీఫారం కూడా ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది.. ముఖ్యంగా ముగ్గురు అభ్యర్థులు పార్టీ టికెట్ ఆశించి నిరుత్సాహానికి గురైనట్లు సమాచారం.. అందులో ప్రధానంగా ఒక అభ్యర్థి తెలంగాణ ఉద్యమం అప్పటి నుంచి బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించగా మరో వ్యక్తి గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి,చివరి క్షణంలో నామినేషన్ విత్ డ్రా చేసుకున్నాడు..కాగా మరో వ్యక్తి పేరు కొత్తగా ప్రస్తుతం ఈ ఎన్నికల వేళ వినిపించింది. చివరికి సోమవారం నామినేషన్ల ప్రక్రియకు కూడా తెరపడింది.. దీంతో బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిని ప్రకటించలేదనే స్పష్టం అవుతోంది..

**బిఆర్ఎస్,బిజెపి మధ్య లోపాయికారి ఒప్పందం**

**ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**పట్టభద్రులు ఆలోచించి ఓటేయండి**

**ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**




## పట్టభద్రులకు అండగా కాంగ్రెస్

**కరీంనగర్,ప్రభాతవార్త:** పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో, బిఆర్ యస్ పార్టీ కేసీఆర్ లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అన్నీ కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కరీంనగర్ లో నామినేషన్ దాఖలు చేశారు. భారీ ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు, డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల నడుమ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది...

16లో..



## కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఏడాది గడిచినా నెరవేర్చలేదు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని ఇప్పటికి ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదనీ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో నీ బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించింది .సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు.. 16లో..

**సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్షలు పక్కన పెట్టాలి**

**మాజీ సీఎం కేసీఆర్ పాలన ఐఫోన్ లాంటిది**

**సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చైనా ఫోన్ లాగా ఉంది**

**- ఎమ్మెల్సీ కవిత**

# బిఫారం ఇవ్వని బీఆర్ఎస్ పార్టీ

మొదటి పేజి తరువాయి..

బిజెపి,కాంగ్రెస్ లు మాత్రం వారి పార్టీ తరపున అభ్యర్థులను ప్రకటించి, బి ఫారం అదజేసి వారి గెలువు కోసం కృషి చేస్తున్నాయి.బిజెపి పార్టీ నాయకులు ఏమో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించలేదని ఆరోపిస్తుండగా ఇక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమో బిజెపి,బిఆర్ఎస్ పార్టీ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొన్నాయని ఒకరిపై ఒకరు విమర్శలు,ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు.. ఇక బిఆర్ఎస్ టికెట్ ఆశించిన అభ్యర్థులు బి ఫారం ఇవ్వకపోవడంతో నిరుత్సాహానికి గురైనట్లు సమాచారం... బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం అభ్యర్థిని ప్రకటించకపోవడంతో,బి ఫారం ఇవ్వకపోయిన అధిష్ఠానం తనకే మద్దతు ఇస్తుందంటూ,టికెట్ ఆశించిన అభ్యర్థులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు... ఏది ఏమైనప్పటికీ పార్టీ అభ్యర్థి లేకపోవడం ఒక ఎత్తు అయితే, వారు ఎవరికి వచ్చే ఓట్లు చిల్లుతారో అనే అభద్రతా భావం అటూ కాంగ్రెస్, ఇటూ బిజెపి అభ్యర్థుల్లో కనిపిస్తుండటం విశేషం..

.బిఆర్ఎస్ నుంచి

పోటీకి సరైన అభ్యర్థులు లేరా లేక పోటీలో విజయం సాధించాలేమని అభ్యర్థిని ప్రకటించలేదా అనే విషయాలు ఆ పార్టీ అధినేత కే తెలియాలి.ఈ విషయంపై వివరణ కోరేందుకు కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిని సంప్రదిస్తే పార్టీ నుంచి ఎవరికి బి ఫారం ఇవ్వడం లేదని తెలిపారు..

# ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు..

చట్ట పరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:

ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు.

## డిజిటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త, వరంగల్ కలెక్టరేట్ :

హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజిటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఖాజీపేట లోని సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో సోమవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా భినక్షఖీ పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటి పైలెట్ ప్రాజెక్టు లో భాగం గా ఎంపిక చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారని దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాలలో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హై టెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి అక్షాంశాలు, రేఖాంశాలను నమోదు జరుగుతుందని, దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందని టైటిల్ యజమానులు (హక్కుదారులు) ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చునని మున్సిపాలిటీల్లో అందజేస్తారని, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం హెలికాప్టర్ లో అమర్చిన సర్వే సంబంధిత పరికరాలు వాటి పనితీరును గురించి కలెక్టర్ సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పర్వదినంకు పటిష్టమైన ఏర్పాట్లు

వారం రోజులపాటు ఉత్సవాలు

ఏర్పాట్లపై అధికారులకు పలుసూచనలు

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహాశివరాత్రి పర్వదినంసందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆయా శాఖలకు చెందిన అధికారులకు సూచించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర నిర్వహిస్తున్నందున డిసిపి రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆలయప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో ఉంచుకొని జాతర లో ప్రచారాల కొరకు ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని ముందస్తుగా తెలియజేశారు.జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారునిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, తాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు తొర్రూరు, సూర్యాపేట, హనుమకొండ బస్సు డిపోలనుండి అదనంగా బస్సులను వేయాలన్నారు. పోలీస్ శాఖ గుర్తించిన ఐదు పార్కింగ్ ప్రదేశాలలో ప్రైవేట్ వాహనాలను నిలుపుదల చేయించాలని అందుకు భక్తులు సహకరించాలన్నారు. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవదర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఘాట్‌రూట్ లో త్రాగునీరు ఇబ్బందులు కలగరాదన్నారు.జాతరకొచ్చే భక్తులు వాహనాల వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ లిమిట్ సూచికలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.జాతరకు సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లపై భక్తులు తరలిరానున్నందున పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉచితంగా వైద్యం అందించాలన్నారు.జాతర నిర్వహిస్తున్న వారంరోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఉత్సవ నిర్వహణ అధికారులు ఈనెల 22వ తేదీన మరొకసారి సమావేశం కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం మహాశివరాత్రి జాతర ఉత్సవాల నిర్వహణ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమన్వయ సమావేశంలో జాతర నిర్వహణ నోడల్ అధికారి ఆర్డీవో వెంకన్న, డీఆర్డీఏ వసంత, జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్ రావు, డిపిఓ స్వరూప, పోలీస్, ఎక్సైజ్, దేవాదాయ శాఖ అధికారులు, తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..

భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 329 మంది ఉపాధ్యాయ ఓటర్లు

నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





ఈ నెల 27న జరుగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన పిఓలు, ఏపిఓలు, ఓపిఓ లు, రూటు, సెక్టార్, నోడల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సోమవారంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయిందని, 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా 13వ తేది సాయంత్రం ఫైనల్ అవుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా 329 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా 7 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ సక్రమంగా నిర్వహించుటలో పిఓలు, ఏపిఓలు, ఓపిఓల విధులు చాలా కీలకమని తెలిపారు. ఎన్నికలకు 13మంది పీఓలు, 12మంది ఏపిఓలు, 24మంది ఓపిఓలను నియమించామని తెలిపారు. విధులపై పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఎన్నికల సంఘం విడుదల చేసిన హ్యాండ్ బుక్ ప్రకారం సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు హ్యాండ్ బుక్ ను చదవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపరు ద్వారా జరుగుతుందని తెలిపారు. 17ఏ ఉండదని కౌంటర్ ఫైల్ మాత్రమే ఉంటుందని, ఓటరుతో కౌంటర్ ఫైల్ పై సంతకం తీసుకోవాలని, కౌంటర్ ఫైల్ పై ఓటరు యొక్క సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్రం సంఖ్య తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. పురుషుల, మహిళా ఓటర్ల సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇవ్వాలని, ఓటర్లు ఓటు హక్కులో పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారా ఓటు వేసే వ్యక్తి పేరు పక్కన క్రమసంఖ్యలో మాత్రమే నంబర్లు వ్రాయాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ జాగ్రత్తగా మడిచి డబ్బాలో వేయించాలని, ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ ఆఫీసర్ సంతకం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ కేంద్రాల సంఖ్యను వేయాలని తెలిపారు. పిఓలతో పాటు పోలింగ్ కేంద్రాలకు ముగ్గురు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, కాబట్టి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపించాలని, దాన్ని వీడియో చిత్రీకరణ చేయాలని తర్వాత ఆ బాక్సును సీల్ వేసి క్లోజ్ చేసిన తర్వాత పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సు నిండితే మరొక బాక్సు ఏర్పాటు చేస్తే మొదటి బాక్సు నంబర్ పోలింగ్ కేంద్రం నంబర్ స్పష్టంగా రాయాలని సూచించారు. ఓటర్లు బ్యాలెట్ పేపరు ను స్టైల్ తో బాక్సులోకి నెట్టకుండా చూడాలని, గట్టిగా నెట్టడం వల్ల బ్యాలెట్ చిరిగే అవకాశం ఉందని తెలిపారు. ఓటర్ల పేరులో తప్పులు ఉంటే , ఏదేని గుర్తింపు కార్డు ఆధారంగా ధ్రువీకరణ తర్వాత ఓటు హక్కుకు అనుమతించాలని తెలిపారు. టెండర్, ఛాలెంజ్ ఓట్లు ఏవైనా నమోదు అయితే పోలింగ్ అధికారులకు ఇచ్చే ప్రత్యేక మైన ఎన్వలప్ లలో భద్రపరచాలన్నారు.

ఓటర్లకు ఓటు వేసిన తర్వాత ఎడమ చేతి వేలుకు ఇంకును అంటించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు సెల్ ఫోన్, పెన్, పెన్సిల్, మంచినీళ్ల బాటిల్స్ తదితర ఎలాంటి వస్తువులను పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఇతర ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేయాలని అన్నారు. ఈ నెల 23 వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జి5 రూమ్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , శిక్షణా నోడల్ అధికారి సీపీఓ బాబు రావు, ఆర్డీఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు రెండు రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా నివేదన తీర్థప్రసాదాలు, బలి హారణము, సేవా కాలం కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నల్లగొండ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా మాగ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని ఐదు రోజులపాటు జరుగుతాయని ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు శనివారం రోజున పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ఠ, దేవతా ఆహ్వానం ఆదివారం రోజున గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు, సోమవారం రోజున స్వామి వారి కళ్యాణ మహోత్సవం, మంగళవారం రోజున అశ్వ వాహనంపై స్వామివారి ఊరేగింపు, బుధవారం రోజున నృసింహస్వామి రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని ఇట్టి వేడుకల్లో వేలాది మంది భక్తులు పరిసర మండలాలు జిల్లాల నుండి వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకుని కోర మీసాలు, పట్టెణామాలు సమర్పించుకుంటారని అధికారులు తెలిపారు. అదేవిధంగా రథోత్సవం రోజున ఆనవాయితీగా మొక్కు చెల్లింపుల్లో భాగంగా రథం పైకి కోళ్లను విసురుతూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ఈ నెల 12 బుధవారం రోజున స్వామివారి రథోత్సవం ఉంటుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరు అవుతారని అధికారులు సూచించారు. ఉత్సవాలను పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకోనున్న భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని నిరంతరం భక్తులకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకన్న తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఈఓ వెంకన్న, స్థానిక ఎస్ఐ సందీప్, అర్చకులు మండల ప్రజలు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడులు

### విశ్రాంత వ్యవసాయ సహాయ సంచాలకులు రాజేశ్వర్

చందుర్తి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

సేంద్రియ ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడును వస్తాయని, రైతులు సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని విశ్రాంత వ్యవసాయ సహాయ సంచాలకులు రాజేశ్వర్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో పురగిరి క్షత్రియ పిరక సంఘం భవనంలో సోమవారం రైతు శిక్షణ కార్యక్రమాన్ని మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులకు దూరంగా ఉంటూ సేంద్రియ ఎరువులను సద్వినియోగం చేసుకొని మంచి పంటలు పండిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు, గతంలో పంటలు పండక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉండేదని ప్రస్తుతం రైతులు చైతన్యవంతులై అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, రైతులు ముఖ్యంగా రసాయనిక ఎరువులు వాడి భూసారాన్ని తగ్గించుకుంటున్నారన్నారు, రైతులు భూసార పరీక్షలు చేసుకొని ఏ పంట వేస్తే బాగుంటుందో తెలుసుకోవాలన్నారు, పంజాబ్, హర్యానా రాష్ట్రంలో అత్యధిక రసాయనిక ఎరువులు వాడడం వల్ల భూముల్లో భూసారం తగ్గి పంటలు పండే పరిస్థితి లేదన్నారు, మన ప్రాంతంలో వరి పంటలకు బదులుగా ఇతర పంటలు వేసి లాభాలు పొందాలన్నారు, సేంద్రియ ఎరువుల వాడకంతో అన్ని రకాలుగా లాభాలు ఉంటాయన్నారు. గతంలో తాను చందుర్తి మండలంలో వ్యవసాయ అధికారిగా పనిచేశానని ఇక్కడ రైతులతో అనుబంధం ఉందన్నారు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య రైతు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, విశ్వ అగ్రోటెక్ సీఈఓ



సుభాష్ సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా రైతులకు పంటల దిగుబడులు, లాభాలు , సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, నాయకులు మర్రి కృష్ణ, చంటి బాబురావు, ఏ రెడ్డి రాజు, వరికల బాపూరావు, లచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, కొమ్మ శంకర్, కుమ్మరి మల్లయ్య తో పాటు అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు

# పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఓదెల ప్రభాతవార్త:

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఓదెల గ్రామంలో చోటుచేసుకుంది ఓదెల మండల కేంద్రంలో పేరం రామయ్య తండ్రి పేరు రాజయ్య 62 సంవత్సరాలు కులం పెరిక అను వ్యక్తికి గత 20 సంవత్సరాల క్రితం ఊపిరితిత్తుల ఆపరేషన్ జరిగిందని అప్పటినుంచి అప్పుడప్పుడు ఛాతిలో మరియు కడుపు నొప్పితో బాధపడేవాడని నిన్న రాత్రి ఆరు గంటల నుంచి 8 గంటల మధ్యలో చాతిలో మరియు కడుపులో నొప్పి తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఏదో పురుగుల మందు తాగడంతో విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం ఎంజిఎం హాస్పిటల్ వరంగల్ తరలించగా మృతుడు చికిత్స పొందుతూ చనిపోయినడని అతని భార్య పేర్నర కొమరక్క ఫిర్యాదు మేరకు పోత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన శ్యామల సంతోష్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కడారి మల్లయ్య, కడారి ఎ , కడారి రాజమ్మ లు దాడి చేసి గాయపరచగా వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు. ఫిర్యాదుదారుని కోళ్లు, కుక్కలు ఇంటి ముందుకు వచ్చి వాకిలి అంత పాడు చేస్తున్నాయని బూతులు తిట్టుచుండగా ఆ కోళ్లు, కుక్కలు మావి కావు అని ఫిర్యాది చెప్పిన వినకుండా కడారి మల్లయ్య తన చేతిలో నీ కర్రతో తలపై కొట్టగా ఫిర్యాదుకి రక్త గాయం అయిందని, పుష్పమ్మ, రాజమ్మలు ఫిర్యాదుదారుని భార్యని చేతులతో కొట్టారని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి తెలిపారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని జవహర్ నగర్ కు చెందిన యువకుడు కొయ్యడ అనిల్ 32 గుండె పోటుతో సోమవారం ఉదయం మృతి చెందాడు. అందరితో కలివిడిగా ఉండే యువకుడు, అతి చిన్న వయసులోనే యువకునికి గుండెపోటు రావడం మృతి చెందడంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఫోన్లో మాట్లాడుతుండగా ఒక్కసారి గా కుప్పకూలి యువకుడు అనిల్ మృతి చెందాడు. యువకుడు అనిల్ కు వివాహం కాలేదు. యువకుడు మృతదేహాన్ని పట్టణానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు ,స్నేహితులు తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో టిఆర్ఎస్ యువ నాయకుడు మృతి

ప్రభాత వార్త ఎలిగేడు:

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకుడు కవ్వంపల్లి అనిల్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు చిన్నవయసులోనే గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి సోమవారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించాడు ఎంతో బహుశాత్తు ఉన్న అనిల్ మృతి చెందడం బాధాకరం అన్నారు టిఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశాడని ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు వీరి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు నాయకులు బాపయ్య బాసంపల్లి వినోద్ నాతరిపోచయ్య పొన్నాల అనిల్ కుమార్ బాసంపల్లి రాజేష్ మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి ఎలిగేడు మాజీ ఉపసర్పంచి కె వెంకటేశ్వరరావు రాజనర్సయ్య శాంతిరెడ్డి బుర్ర సత్యములు అనిల్ కు శ్రద్ధాంజలి ఘటించారు

## నేరాలు-దారుణాలు

# మహిళను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### -25 వేల రూపాయలు జరిమాన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధర్మారం మండలం పత్తిపాక కు చెందిన కనుక మనవ్వ కు ఇద్దరు కుమార్తెలు చిన్న కుమార్తె అయిన లత ను పాత గూడూరు గ్రామం వెల్గటూర్ మండలము కు చెందిన దేవయ్యకు ఇచ్చి వివాహం చేయడం జరిగింది. లత యొక్క భర్త జీవన ఉపాధి నిమిత్తం బయట దేశానికి వెళ్లేవాడు. పాత గూడూరు గ్రామానికి చెందిన బోయిని రమేష్ అను వ్యక్తి లత యొక్క ఇంటికి అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండేవాడు. తేదీ 712021 రోజున రాత్రి 11 గంటలకు సమయంలో రమేష్ లత యొక్క ఇంటికి వచ్చి, అక్కడ వారిద్దరి మధ్య గొడవ జరుగగా, దానితో రమేష్ ఆమెని చంపాలని ఉద్దేశ్యంతో ఆమెని గట్టిగా గొంతు పిసుకగా ఆమె ముక్కులో నుండి రక్తం వచ్చి చనిపోవడం జరిగింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు న్నిదితుడు అయిన బోయిని రమేష్ ను కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు న్నిదితునికి జీవిత ఖైదుతో పాటు 25000 / రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ప్రేమ కుమార్ , కిషోర్ , రామచందర్ రావు ,కోటేశ్వర్ , కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ మరియు సి ఎం ఎస్ ఎస్ ఐ శ్రీకాంత్, సి ఎం ఎస్ పి సీ ఎం కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అభినందించారు.

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

### ఇరవై తొమ్మిది వేల విలువ గల మద్యం స్వాధీనం

చందుర్తి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



చందుర్తి, మండలం ఎన్గల్, జోగాపూర్, రామారావు పల్లె గ్రామాల్లోని బెల్ట్ షాపులపై సోమవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించి 29 వేల విలువగల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చందుర్తి ఇన్చార్జి ఎస్ హెచ్ ఓ,అశోక్ కుమార్ తెలిపారు. ఎన్గల్ గ్రామానికి చెందిన కుసుంబ లింగయ్య వద్ద రూ. 7,630 విలువగల పద్యం సీసాలు , జోగాపూర్ లో రూ. 3,850 విలువగల మద్యం,రామారావు పల్లె గ్రామానికి చెందిన ముని రాములు వద్ద రూ. 17,650 గల మధ్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్ హెచ్ ఓ అశోక్ కుమార్ తెలిపారు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవ న్నారు.

## పాస్ పోర్ట్ పోయినది

నా పేరు ఆత్మకూరి సురేష్ తండ్రి రాజయ్య, ఇ.నెం. 458/7/1ఎ, గ్రా., మం, పెగడపల్లి, జిల్లా జగిత్యాల నా పాస్ పోర్ట్ నెం, ఎన్ 599 6124 గలది తేది 30/01/2025 రోజున ద్విచక్ర వాహనం మీద చెరువు గట్టు నుండి పెగడపల్లి కి వెల్లెటపుడు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది దొరికిన వారు సే నెం, 95155 46236, ఏ.సురేష్ పెగడపల్లి కి తెలుపగలరు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ Abdul Rasool Mohamed Ismail, S/O Abdul Rasool, Residing at 7-4-275,Kashmeergadda, Karim nagar, Has changed my name to Mohammed Ismail.
(Ro.No. 42250)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కోరుట్ల మున్సిపాలిటీ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బేకరీ, స్వీట్ హౌస్, పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామని తెలిపారు. వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణాల వద్దనే తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు స్వయంగా అందించాలని తెలియజేశారు లేనిచో శీజూలీ2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారుగా 16,000/ రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది జగదీష్, రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పథకాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా నర్సంపేట్ పట్టణములోని రచ్చ శ్రీనుబాబు గఆధ్వర్యములో నేషనల్ కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి కోరుట్ల పట్టణములోని గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అబ్దుల్ ముజిల్(గోల్డ్ మెడల్), అబ్దుల్ ముక్సిత్(గోల్డ్ మెడల్), ఆఫీరా ఖానం(గోల్డ్ మెడల్), ఫాజ్నా ఫాతిమా(గోల్డ్ మెడల్), షేక్ అమన్(గోల్డ్ మెడల్), సుశ్రీత్(సిల్వర్ మెడల్), తీ. ప్రభాస్(సిల్వర్ మెడల్), వీరికి కటా విభాగములో ఐదు గోల్డ్ మెడల్స్ మరియు రెండు సిల్వర్ మెడల్స్, కుంతే విభాగములో రెండు గోల్డ్ మెడల్స్ మరియు ఒకటి సిల్వర్ మెడల్ మొత్తము పది మెడల్స్ గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. దీనికి ముఖ్య అతిధులుగా తీ. మహేష్ కుమార్ గౌడ్ గారు(ఎమ్మెల్సీ ,పీసీసీ ప్రెసిడెంట్ ), దొంతి మహదేవ్ రెడ్డి గారు( ఎమ్మెల్యే నర్సంపేట ), శిహ్యాన్ గణేష్ మార్గజి(జడ్జి ముంబై వరల్డ్ కోఆర్డినేటర్ ఇండియా ), బైరి లింగమూర్తి( ప్రెసిడెంట్ ), బండి ప్రవీణ్(స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ) పలాయి రవి కుమార్ ( వైస్ ప్రెసిడెంట్ ) టోర్నమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ భవాని చాంద్ రచ్చ మరియు గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ అబ్దుల్ మోయిజ్ , ప్రిన్సిపాల్ ఉమేరియా సుల్తానా, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## ఏడుగురు రౌడీషీటర్ల బైండోవర్

చందుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చందుర్తి మండలంలోని ఏడుగురు రౌడీషీటర్లను సోమవారం అరెస్టు చేసి చందుర్తి తాహా సిల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు చందుర్తి ఇన్చార్జ్ ఎస్ హెచ్ ఓ అశోక్ కుమార్ తెలిపారు. అసిరెడ్డిపల్లికి చెందిన చింతం శేఖర్, బొల్లు శ్రీనివాస్, గంగుల శ్రీనివాస్, అల్లే రాజేందర్, తిమ్మాపూర్ కు చెందిన గంగిపల్లి గణేష్ మూడపల్లి గ్రామానికిచెందిన బండారి హనుమాన్లు గౌడ్, చందుర్తికి చెందిన బొల్లు మనోజ్ కుమార్ లను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వారిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి వదిలిపెట్టినట్లు చందుర్తి ఇన్చార్జి ఎస్ హెచ్ ఓ అశోక్ కుమార్ తెలిపారు.

## బిఆర్ఎస్వి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిఆవిష్కరించారుభారత రాష్ట్ర సమితి విద్యార్థి రాష్ట కార్యదర్శి, పాదం తిరుపతి రూపొందించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం క్యాలెండర్ ను సోమవారం రోజున జగిత్యాల జిల్లా బి ఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారుఈ సంధ్బంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర గొప్పదని అన్నారు ప్రజల పక్షాన ఉంటూ..ప్రశ్నించే గొంతుకుల లాగా విద్యార్థి నాయకులు పని చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ దావా వసంత టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒరుగంటి రమణ రావు జగిత్యాల మాజీ మార్కెట్ చైర్మన్ ఆసిఫ్ బి ఆర్ ఎస్ వి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల ఎమ్మెల్యేని కలిసిన జగిత్యాల పట్టణ ఎంఐఎం పార్టీ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఫిబ్రవరి 14వ తేదీన రాత్రి షబ్ భరత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో ఖబరస్తాన్ లలో పారిశుధ్య పనులను చేపట్టాలని ,ఉస్మాన్ పుర ఖబరస్తాన్ వద్ద ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్ ను వేరే చోటికి మార్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల పట్టణ ఎంఐఎం పార్టీ నాయకులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారుల దృష్టి కి తీసుకెళ్లి అవసరమైన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎంఐఎం అధ్యక్షులు మహమ్మద్ యూనస్ నదీం, పార్టీ నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం

### -అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పూరనిపేట లో గల శ్రీ హన్మంత్ సహిత శివపంచాయత్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సోమవారం రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో మొదట అంకురార్పణ, కంకణాదారణం, పుణ్యవచనం, హోమం, మస్తంగ్రుహణం,దేవత ఆహ్వానం, భేరితాండవం,అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మి నరసింహా స్వామీ ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలను భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ,భక్తులు, ఉత్సవకమిటి సభ్యులు పాలుగోన్నారు




## వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

### -ప్రత్యేక పూజలు..అన్న ప్రసాద వితరణ

కోరుట్ల, ప్రభాతవార్త:



21వ ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని స్థానిక శ్రీ అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు త్రిపాఠి, గౌతం శర్మ గారల వైదిక నిర్వహణలో అయ్యప్ప, సరస్వతీ అమ్మ వారి మూలవిరాట్టుకు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాల క్రితం మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ కరకమలములచే అయ్యప్ప, సరస్వతీ మూర్తులు ప్రతిష్టించబడి ప్రతి యేటా అయ్యప్ప జాతర, శరన్నవరాత్రి ఉత్సవాలు, ప్రత్యేక పూజలు, అక్షరాభ్యాసాలు, అన్నదానాలు నిర్వహిస్తున్నామని, ఆలయాలు నిత్య పూజలతో అలరారుతున్నాయని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా 60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ప్రహరీ గోడ, అర్చకులకు సిబ్బందికి మరియు స్వాములకు నిలయం నిర్మాణ పనులకు దాతలు ధన, వస్తు రూపేణా సహకరించాలని కోరారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తోట రాజు, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి, గెల్లె శ్రీనివాస్ , చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు గడ్డం మధు, గాజంగి లక్ష్మీపతి, నీలి శ్రీనివాస్, అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం, పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థి ఎంపిక

భీమారం, ప్రభాతవార్త;



భీమారం మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బండపల్లి జశ్వంత్, 7వ తరగతి విద్యార్థి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మీరాం నాయక్ ప్రకటించారు. మెదక్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నాడని వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. పోటీలకు విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు అష్ఫాక్ హుస్సేన్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప విషయం అని, జాతియస్థాయిలో కూడా గొప్ప ప్రదర్శన చేయాలని జశ్వంత్ కి షూ ప్రధానం చేశారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు అబ్దుల్ మజీద్ గారు క్రీడా దుస్తుల ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల



సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వదు

## బీర్పూర్ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న జగిత్యాల ఎమ్మెల్యే

ప్రభాత వార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని భక్తులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని, బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను అంగరంగా వైభవంగా నిర్వహించాలని స్వామి వారికి ఎటువంటి లోటు లేకుండా జాతర కార్యక్రమాలు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు




రామచంద్ర రావు, నాయకులు నరపక రమేష్, స్రామాట్, మజి ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మీ సేవా సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో బేతి రాంమోహన్ రెడ్డి సోదరి దివ్య నూతన మీ సేవ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన మీ సేవ సెంటర్ ప్రారంభించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన రసమల్ల శంకర్ భార్య పుష్ప అదే గ్రామానికి చెందిన రసమల్ల విజయ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ సమావేశం సోమవారం కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ బారీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ జమీల్ అహ్మద్ ఈద్గా కమిటీ అధ్యక్షుడిగాఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గతంలో కమిటీ ఆధ్వర్యంలో సయ్యద్ జమీల్ అహ్మద్ ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించారు . ఈ సందర్భంగా సెంట్రల్ ముస్లిం కమిటీ సభ్యులు మత పెద్దలు, స్థానికులు ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్ ఎన్నికైన సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఈద్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జమీల్ అహ్మద్ మాట్లాడుతూ తను గతంలో చేసిన సేవలకు గుర్తించి మరోసారి ఎన్నుకున్న సందర్భంగా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ కేంద్రాన్ని సందరించిన విద్యార్థులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బిజెడ్సి విద్యార్థినిలు పర్యాటక సందర్శనలో భాగంగా బాటని మరియు కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో పొలాసలోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ కేంద్రాన్ని సోమవారం సందర్శించించారు. విద్యార్థులకు కళాశాల స్టాఫ్ అన్నపూర్ణ , పవన్, రత్నాకర్ మరియు సత్యనారాయణ వివిధ పంటల గురించి పర్యావరణ గణాంకాల గురించి మట్టి నమూనాలను సేకరనా మరియు వివిధ పరీక్షల గురించి వివరించారు సెరికల్చర్ విభాగాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి చంద్రయ్య, నరేష్, వాసవి మరియు గీత పాల్గొన్నారు ఈ సందర్శనలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వారి ప్రశ్నలు నివృత్తి చేసుకుంటూ పాల్గొన్నారు.

## చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుని పై డాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుని పై డాడిని ఖండిస్తూ భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద సోమవారం నిరసన తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్లోని ప్రసిద్ధ చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చెయ్యడం దురదృష్టకరమని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నన్న. దైవసేవలో నిమగ్నమైన రంగరాజన్ను బెదిరించి దాడి చేయడం అమానుషమన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. మరో మారు ఇలాంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిదిళీ రాజు, పుప్పాల సత్యనారాయన, ముసిపట్ల లక్ష్మీనారాయణ, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, బొషెట్టి ప్రభాకర్, బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, గాధాసు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గ్రామంలో క్షుద్ర పూజల కలకలం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామంలో స్థానిక తెలంగాణ విగ్రహం కూడలిలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహిం చినట్టు స్థానికులు తెలిపారు గ్రామస్తులు ప్రయాణించే కూడలి వద్ద క్షుద్ర పూజలు చేయడంతో రోజు పాఠశాలకు వెళ్లే పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు అని ఇలాంటి ఘటన మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను కూడలి వద్ద గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## అర్థ గణాంక శాఖ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాలలో అర్థ గణాంక శాఖ జగిత్యాల జిల్లా నాన్ గేజిటెడ్ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక సోమవారం నిర్వహించడం జరిగినది. ఎన్నికల అధికారిగా టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి గారు వ్యవహరించడం జరిగినది. ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్థ గణాంక శాఖ ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్థ గణాంక శాఖ నూతన జిల్లా అధ్యక్షులు గా సంపత్, కార్యదర్శి గా అశ్విని, కోశాధికారి గా శ్రీలత, ఉపాధ్యక్షురాలు గా శిరీష, కార్యనిర్వాహక కార్యదర్శి గా రాణాప్రతాప్, కార్యవర్గ సభ్యులు గా నరేష్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కోశాధికారి సాహెద్ బాబు, సహధ్యక్షులు మహమూద్, డివైఎస్ఓ రామకృష్ణ రెడ్డి, గజేంద్ర ప్రసాద్, మహేష్, మధు, కవిత, దివ్య, సాయి కుమార్, కిరణ్ కుమార్, శ్రావ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలి

## మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త: పట్టణంలో దుకాణ,వీధి వ్యాపారులు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని,దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని బేకరీ, స్వీట్ హౌస్, పలు వైన్ షాపులో ,కిరాణా దుకాణాలలో మున్సిపల్ ప్రత్యేకాధికారి ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారుగా రూ.ఆరు వేలు జరిమానా విధించడంతో పాటు,వ్యాపారులు బట్ట సంచులు వాడాలని తెలిపారు. వ్యాపారులనుద్దేశించి మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణాల వద్దనే తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు స్వయంగా అందించాలని తెలియజేశారు. లేనిచో చట్ట ప్రకారం జరిమానా విధించబడునని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, పర్యావరణ ఇంజనీర్ విష్ణు, నిజాం, ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.



## తేనెటీగల దాడిలో గాయపడ్డ వారిని పరామర్శించిన శ్రీను బాబు


మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా తేనెటీగల దాడి చేయడంతో పలువురు యువకులు గాయపడగా వారిని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు పరామర్శించారు. ఎండి నూరజ్ ,దబ్బిద శంకర్ తాజ్,యశ్వంత్ లకు తేనే టీగల దాడిలో(తేనె టీగలు కుట్టగా) గాయపడ్డారు. కాగా వారిని స్థానిక మంథని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను దుద్దిల్ల శ్రీను బాబు కోరారు. అవసరమైతే వారికి మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని ప్రభుత్వం హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించాలని ఆయన కోరారు

## పంచాయతీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీలో పని చేసే కూలీలకు పని ప్రదేశములో ఎండ తీవ్రతను దృష్టి లో ఉంచుకొని వారికి జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజున మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి ద్వారా పంచాయితీ కార్యదర్శుల కు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఓఆర్ఎస్ పాకెట్స్ అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి అనిల్ రెడ్డి, ఏపీవో సదానందం,పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవసరానికి మట్టి, మొరం తీసుకునేందుకు తహశీల్దార్‌ల ద్వారా అనుమతి

### -ఆది, సెలవు దినాల్లో తరలింపునకు అనుమతి లేదు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సామాన్య ప్రజలు తమ సొంత అవసరాల కోసం మట్టి, మొరం తీసుకునేందుకు తహశీల్దార్‌ల ద్వారా అతి తక్కువ ధరకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సొంత ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టి, మొరం సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జిల్లాల్లో మట్టి, మొరం తీసుకునేందుకు ఒక ట్రాక్టర్ 200 రూపాయలు, టిప్పర్ 800 రూపాయల రుసుము తహశీల్దార్‌లకు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ తెలిపారు. మట్టి, మొరం అవసరమైన వారు మండల తహశీల్దార్ కార్యాలయంలో మట్టి అవసరం, ట్రిప్పుల వివరాలు, వాహన వివరాలు, డ్రైవర్ లైసెన్స్ కాపీలను జత చేస్తూ దరఖాస్తు చేసుకుని ట్రాక్టర్ 200 రూపాయల, టిప్పర్ 800 రూపాయలు చొప్పున రుసుము చెల్లించిన 24 గంటల్లో అనుమతులు జారీ అవుతాయని అన్నారు. మట్టి తరలింపు స్థలం, తేదీ, సమయం, అనుమతించిన వాహనాలు వివరాలతో తహశీల్దార్ అనుమతులు జారీ చేస్తారని, తహశీల్దార్ జారీ చేసిన అనుమతి పత్రంతో సంబంధిత మండలంలో గుర్తించిన లోకల్ రిసోర్స్ వద్ద నుంచి మట్టి, మొరంను తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. మట్టి సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఎక్కడా డంప్‌లు సృష్టించడానికి వీలు లేదని, డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాలని, సాయంత్రం 5 తరువాత మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మట్టి తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్, టిప్పర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్‌కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని, వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. మండలాల్లో గుర్తించిన మట్టి లోకల్ రీసోర్స్‌లలో సంబంధిత తహశీల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే మట్టి వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి నెలా మట్టి తరలింపు వివరాలతో నివేదికను సంబంధిత తహశీల్దార్లు అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సభ్యత్వాల పట్ల క్రియాశీలకంగా పనిచేయాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఈసందర్భంగా ప్రతీ ఒక్కరూ క్రియాశీలకంగా పనిచేసి మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేయించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీతారావు, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుకన్య మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌ను బలపరుస్తూ ప్రతీమహిళకు రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన పథకాలను వారికి వివరించే విధంగా పనిచేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికలల్లో మహిళలు రాణించాలని కోరారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం

మెట్‌పల్లి ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ కార్యక్రమాన్ని మండలం లోని బండ లింగాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిరంతరం కృషి చేస్తారని, చాలాకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న జీవో నెంబర్ 317 న్యాయం జరిగేలా పోరాటం, ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన రెండో పెండింగ్ పీఆర్సీ, ఫిట్మెంట్, డి ఎస్ అమలుకు కృషి చేస్తారని అన్నారు. అలాగే ఉద్యోగస్తుల పెండింగ్ బకాయిల గూర్చి ప్రభుత్వం పై ఒత్తిడి, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనంతో పాటు వైద్య బీమా కోసం ప్రభుత్వంతో చర్చలు, ఉద్యోగుల బదిలీలు ప్రమోషన్లలో పారదర్శకత కోసం నిరంతర కృషి , యుపిఎస్సి గ్రూప్ వన్, బ్యాంకింగ్ లాంటి పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్, విద్యార్థులకు ఉపకార వేతనాలు, బాలిక విద్య ప్రోత్సాహం లాంటి అనేక గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు మల్కా కొమురయ్య. చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు మారు జనార్ధన్ రెడ్డి, జంగిటి శ్రీధర్, గుండనీ భూమన్న, నల్ల వెంకటేష్, పీసు రాజేందర్ ,రమేష్ యాదవ్,కాటిపల్లి సురేష్ రెడ్డి, దినేష్, రాజశేఖర్, బోగ గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డుల కోసం టాపింగ్ టెస్ట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం లోని గోధూర్ గ్రామానికి చెందిన ఏడుగురు, డబ్బా గ్రామానికి చెందిన ఇద్దరికి, యామాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు గీత కార్మికులు గుర్తింపు కార్డు కొరకై సోమవారం టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో దరఖాస్తు చేసుకోగా టాపింగ్ టెస్ట్ నిర్వహించాడానికి మెట్‌పల్లి అబ్కారి శాఖ ఎస్సై సందీప్ రావు నేతృత్వంలో గోధూర్ గ్రామానికి వచ్చి టాపింగ్ టెస్ట్ ను నిర్వహించారు. ఆ టెస్టుల్లో 9 మంది గీత కార్మికులు తమ ప్రతిభను కనపరిచారు. ఈ ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు సుభాష్ గౌడ్ మాట్లాడుతు మండల పరిధి గ్రామాల్లో ఉన్న గీత కార్మికులు గుర్తింపు కార్డు లేకపోతే సంప్రదించాలని కోరారు. గుర్తింపు కార్డు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదురు గ్రామ గీత కార్మికుల సభ్యులు చెట్ల జోగేశ్వర్ గౌడ్, చెట్ల శ్రీనివాస్ గౌడ్, చెట్ల రవి గౌడ్, కట్ట పెద్దల నరసయ్య, కట్ట రవి, భువనగిరి శ్రీనివాస్ గౌడ్, అఖిల్, చరణ్ గౌడ్, కుంట విజయ్ గౌడ్, బాలరాజ్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాహణదారులపై పెట్రోల్ బంకుల నిలువు దోపిడీ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండల కేంద్రములో ఉన్న పెట్రోల్ బంకు యజమానులు ఆడిందే ఆట ,పాడిందే పాటగా నడిపిస్తున్నారు . సంబంధిత అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు . అడిగే నాధుడు లేకపోవ డముతో ఇష్టానుసారంగా పెత్తనం చెలాయి స్తున్నారు .ఒక్కొక్క బంకు దగ్గర ఒక్కో రకమైన మోసం చేస్తూ వాహనదారుల ను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు .కల్తీ పెట్రోల్ ,డీజిల్ తో వాహనాలు పాడవుతుంటే పెట్రోల్ ,డీజిల్ కోసం వచ్చే వాహన దారులకు తీసుకున్న డబ్బులకు సరిపడా పోయడం లేదని కస్టమర్లు వాపోతున్నారు .దీనికి ఉదహరనే ఆదివారం జరిగింది . గత కొద్ది సంవత్సరాలుగా ఒక మంచి పేరున్న బంకు దగ్గరకు మండలానికి చెందిన వాహణదారుడు పెట్రోల్ కోసం వెళ్ళాడు . 1వంద 10 రూపాయల పెట్రోల్ ఖాళీ లీటర్ బాటిల్ లో పోయించాడు . లీటర్ బాటిల్ లో సగం వరకు పెట్రోల్ రావడంతో కస్టమర్ ఒక్క సారి షాకుకు గురి అయ్యాడు .ఇదేమిటని గుమస్తాను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పినట్లు సమాచారం . ఇలా ప్రతి రోజు జరుగుతున్న మోసాన్ని సంబంధిత అధికారులు చూసి చూడనట్లు పర్యవేక్షిస్తూ అమ్యామ్యాలకు అలవాటు వద్దరని వాహనదారులు వాపోతున్నారు . ఇప్పటికైనా నిలువు దోపిడీ చేసున్న బంకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు . సదరు బంకు యజమానిని వివరణ కోరగా అనుకోకుండా విద్యుత్ పోవడమే కాకుండా పంపు లోసాంకేతిక సమస్యలు తలెత్తితే అలా జరుగుతుందని పేర్కొన్నారు .

# సిరిసిల్ల వార్త

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

-ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు

వీర్నపల్లి ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజు మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యకర్తల సమావేశంలో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి గా పిట్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గా మాదుగుల లింబద్రి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడిన వారికీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమ ఎన్నికకు తోడ్పాడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్,జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి ఎన్నిక సమావేశంలో మండల నాయకులు బండారి మహేష్, భట్టు పిర్యా నాయక్,బానోత్ శ్రీనివాస్ నాయక్, లకావత్ రాజు నాయక్, బోద వెంకటేష్, కంటం రవి, మామిండ్ల మోహన్, బానోత్ విష్ణు నాయక్, భూక్య గజన్ లాల్ నాయక్, మనాల రజినీకాంత్, బానోత్ రాజు నాయక్, అజిత్,తావుటు రాజు తదితరులు ఉన్నారు

# పంట పొలాలను పరిశీలించిన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన రైతులు సాగు చేస్తున్న వరి మరియు మొక్కజొన్న పంట పొలాలను జిల్లా ఏరువాక కేంద్రం , కరీంనగర్ శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు . క్షేత్ర ప్రదర్శనలో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతు వరి పైరు దుబ్బు చేసే దశ నుండి చిరు పొట్ట దశలో ఉందన్నారు . జిల్లా వ్యాప్తంగా సాగు చేస్తున్న వరి పంటలో కాండం తొలిచే పురుగు ఆశిస్తుందని సూచించారు . యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు అత్యంత సమస్యాత్మకం అన్నారు . వరి పంటలో ఆశించే కాండం తొలిచే పురుగు నివారణ చర్యలను సూచించారు. కాండం తొలిచే పురుగు ఉధృతిని గమనించడానికి దీపపు ఎర, సోలార్ దీపపు ఎర లేదా లింగాకర్షక బుట్టలను అమర్చుకొని రెక్కల పురుగులపై నిఘా పెట్టాలన్నారు . ఎకరాకు 3 లింగాకర్షక బుట్టలను పెట్టి అందులో వారానికి బుట్టకు 2530 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలను చేపట్టాలన్నారు . నాటు వేసిన 1520 రోజుల తర్వాత ఎకరానికి కర్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి 8 కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3సిజి 10 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 4 కిలోలు బురద పదునులో వేయాలన్నారు . రైతులు అధునాతన పద్ధతులతో వ్యవసాయం సాగు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా.ఏం. రాజేంద్ర ప్రసాద్ , రైతులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం తరలిస్తున్న ఇరువురు వ్యక్తుల అరెస్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఇరువురు వ్యక్తుల ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు తీసుకెళ్తున్న గ్రామానికి చెందిన దిడ్డి స్వామి, మురికి శ్రీనివాస్ లను పట్టుకుని వారి వద్ద నుండి ఒక క్వింటాల్ పిడిఎస్ బియ్యం, యాక్టీవ వాహనం ను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి విక్రయించిన చర్యలు తప్పవని ఎస్సై ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పిహెచ్‌సీలో అందుబాటులో లేని సిబ్బంది

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:



మండల కేంద్రములో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యం సరిగా అందడంలేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు . గాలిపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు కుక్క కరిచిందని మండల కేంద్రములో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం సాయంత్రం వెళ్ళింది .అందుబాటులో ఉన్న మహిళా వాచ్ మెన్ ను చికిత్స గుర్చి సిబ్బంది ఉన్నారని అడగగా అందుబాటులో లేక పోవడముతో బాధితురాలి బంధువుతో వాచ్ మెన్ సరైన సమాధానం చెప్పక పోవడముతో కోపోద్రిక్తు లయ్యారు . వెంటనే జిల్లా అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించే లోపు అందుబాటులో ఉన్న రెండవ ఏ ఎన్ ఎమ్ లు బాధితురాలికి చికిత్స అందించి వారిని తిరిగి పంపించినట్లు డ్యూటీలో ఉన్న సిబ్బంది పేర్కొన్నారు.

## ముదిరాజుల ఐక్యతతోనే అనుకున్న లక్ష్యం సాధ్యం

-ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హనుమాన్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ముదిరాజులు ఐక్యతతో ఉండి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హనుమాన్లు అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాత్ర బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన సోమవారము నిర్వహించిన జిల్లా అధ్యక్ష పాలక వర్గ సభ్యుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలంటే ముదిరాజ్ కులస్తులంతా ఐక్యంగా ఉండి ముందుకు వెళ్లాలని కోరారు. అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తే తాను అనుకున్న గమ్యాన్ని చేరుకున్నారని, అదే స్ఫూర్తితో ముదిరాజులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజులు ఎక్కడ పోటీపడిన సంఘటితంగా ఉండి వారిని గెలిపించుకోవాలన్నారు. ముదిరాజులు అంతా ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే ముదిరాజుల బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మారుతుందని అప్పటి వరకు పోరాటం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా పాలకవర్గ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మండల ముదిరాజ్ సంఘం నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 121 దరఖాస్తుల స్వీకరించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజావాణికిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ 121 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించారు . ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నైపుణ్య శిక్షణ అత్యంత ఆవశ్యకత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రపంచవ్యాప్తంగా మారుతున్నా కాలానికి అనుగు ణంగా ఉద్యోగ నైపుణ్య శిక్షణ అనేది అత్యంత ఆవశ్యకమని టాస్క్ అండ్ కెరీర్ గైడెన్స్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ పై ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విప్రో హెచ్ఆర్ రిక్రూటర్ ఏం ప్రవీణ్ కుమార్ హాజరై బాడి లాంగ్వేజ్, సెల్ఫ్ ఇంట్రడక్షన్ ఇంటర్వ్యూ స్కిల్స్ గ్రూప్ డిస్కషన్ తదితర అంశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా తగిన ఉదాహరణలతో వివరించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ వైస్ ప్రిన్సిపాల్ ధర్మపురి, అధ్యాపకులు అదివిష్ణు, వాణి, బిక్షమయ్య, శ్రీనివాస్, సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, శైలజ, దీపిక, భార్గవి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మహా శివరాత్రి వేడుకలు విజయవంతం చేయాలి

**- ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి**
**- ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు జాతర నిర్వహ ణ**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి జాతర వేడుకలు విజయవంతం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో, ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సు లు, పారిశుద్ధం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు చేయాలన్నారు. ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్ ,సి.సి.టీ.వి.ల ఏర్పాటు సాంస్క ృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మహా శివరాత్రి జాతర వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఫోన్ సిగ్నల్స్ సమస్య దృష్టిలో ఆపరేటర్లతో చర్చించి తాత్కాలిక టవర్ల ఏ ర్పాటు చేయాలని అన్నారు. వివిధ డిపోల నుంచి మొత్తం 857 బస్సు లు నడిపించనున్నట్లు తెలిపారు. 20 లక్షల లీటర్ల నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. 500 మంది పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వేములవాడ మున్సి పల్ కమిషనర్ అన్వేష్ పేర్కొన్నారు. 8 అగ్నిమాపక వాహనాలు, ఇప్పటికే 260 సీసీ కెమెరాలు ఉండగా మరో 180 కెమెరాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. 24 మంది గజ ఈత గాళ్లు సేవలు అందిస్తారని అధికారులు వివరించారు. 3 లక్షల లడ్డులు, ప్రసాదం సిద్ధంగా పెట్టనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు. జాతర సందర్భంగా గుడి చెరువు ప్రాంతంలో భక్తులకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జాతర విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి, ముఖ్య అతిథులకు వసతి సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పందిరి దగ్గర అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్క ృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, త్రాగు నీటి సరఫరా ఉండాలని అన్నారు. తిప్పాపూర్ చౌరస్తా దగ్గర సాయంత్రం ఉండే మార్కెట్ జాతర సమయంలో ఉండకుండా ముందస్తు సమాచారం సంబంధిత వ్యాపారులకు అందజేయాలని ఎస్పి మున్సి పల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి

**-కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్**
**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ( టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు సైబర్ నేరాల కట్టడిపై రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బందికి, పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తును తీసుకోవాల్సి న చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అవగాహన కల్పిస్తూ సిపి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు సైబర్ వారియర్ అందుబాటులోకి వస్తారని, సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సిఆర్‌పి)లో నేరాన్ని నివేధించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహన కల్పించడం జరిగిందని, పోలీస్ స్టేషన్, టిఎస్‌సిఎస్‌బి మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని సిపి తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు. సైబర్ వారియర్స్‌కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్‌ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్‌కు, ఎన్‌సిఆర్‌పి పోర్టల్లో గాని, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్‌కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని, మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సిపి సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఎఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 30 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే



విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయాన్ని తరలించేందుకు ప్రయత్నించడం సమంజసం కాదు

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి నియోజకవర్గంలోని నేరెళ్ల గ్రామంలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించగా, అట్టి విద్యాలయాన్ని నిజామాబాద్ ఎంపీ అరవింద్ తమ పార్లమెంట్ నియోజకవర్గానికి తరలించేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో 18 నవోదయ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వగా, అందులో ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేయడానికి అధికారులు నిర్ణయించడం జరిగింది. అట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. నవోదయ పాఠశాల భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు ఎస్టి సంక్షేమ వసతి గృహంలో విద్యాబోధన జరిగేలా అధికారులు నిర్ణయించి అట్టి వసతిగృహాన్ని సైతం సందర్శించారని తెలిపారు. మంజూరైన పాఠశాలను కేంద్రంలో తామే అధికారం ఉన్నామని, నిజామాబాద్ భాజపా ఎంపీ అరవింద్ తమ నియోజకవర్గానికి తరలించేందుకు గత కొన్ని రోజుల నుండి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నియోజకవర్గంలో ఒక నవోదయ పాఠశాల తో పాటు కేంద్రీయ విద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ, ఎస్సీ నియోజకవర్గమైన ధర్మపురిలో మంజూరైన నవోదయ పాఠశాలను సైతం తరలించేందుకు ప్రయత్నించడం చాలా దురదృష్టకరమని విమర్శించారు. ఇట్టి విషయంలో ఢిల్లీ వెళ్లి ఎంపీ అరవింద్ తోపాటు సంబంధిత అధికారులను కలసి నవోదయ పాఠశాలను తరలించకూడదని విన్నపం చేస్తానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి కి లేఖ రాస్తానని , పాఠశాల తరలి పోకుండా ఈ నెల 16 వరకు అన్ని ప్రయత్నాలు చేయడం జరుగుతుందని, ఒకవేళ కామే అధికారంలో ఉన్నామని పాఠశాలను తరలిస్తే గనుక తదుపరి తమ కార్యాచరణ నిర్ణయించుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, జక్కు రవీందర్, సింహరాజు ప్రసాద్ , కుంట సుధాకర్, అప్పం తిరుపతి, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు అందజేత.....

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ షార్ట్ ఫిలిం మేకర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ 2025 క్రికెట్ టోర్నమెంట్ నేటితో ముగిసింది. క్రికెట్ పోటీల్లో విన్నర్ గా డాకు మహారాజ్ కెప్టెన్ కలర్ సత్తన్న టీం, రన్నర్ గా విశ్వంభరా కెప్టెన్ సాయి మల్ల మధు లు గెలుపొందారు. ఈ సందర్భంగా విజేతలకు



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమళ్ళ శ్రీనివాస్,రాదండి సదయ్య చేతుల మీదుగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో గెలుపు ఓటమిలు సహజమన్నారు. ఎవరు గెలిచినా ఓడిన అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతామాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నడిమెట్ల గణేష్, కోశాధికారి కనపర్తి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు లోకిని కుమార్,సదన్ యాదవ్,రుద్రోజు వాయు కుమార్,అనిత్ రాజ్, సొల్లరారి, రాజారాం మోహన్ రెడ్డి, సిద్దు కనకం ,డాక్టర్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు ధీమాగా రాయాలి

**ఆత్మవిశ్వాసం విజయ సాధనలో కీలకంమనసు**

**ఆధీనంలో ఉంటే విజయం మీ సొంతం..**

**ప్రముఖ సైకాలజిస్ట్ డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి..**

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండల కేంద్రంలోని బి.సి. వసతి గృహంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు పదిలో 10 జి.పి.ఎ. సాధనకు నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ రిహాబిలిటేషన్, సైకాలజిస్ట్ డాక్టర్. అట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల ఉంటే పది జీ.పి.ఏ. మీ సొంతం అవుతుందని పిలుపునిచ్చారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడుతుందని, ఆత్మవిశ్వాసం విజయ సాధనలో కీలకం. సమస్యల సాధనలో ధైర్యంగా ఎదుర్కొని సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగేలా దూసుకెళ్లాలన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడంలో ఎదురయ్యే అడ్డంకాలను



దాటాలని తెలిపారు. పరీక్షలకు ప్లానింగ్ తప్పని సరి, పరీక్షలు ధీమాగా రాసినప్పుడే పరీక్షల ఒత్తిడి దూరం అవుతుందన్నారు. పరీక్షల సమయంలో ఆహారం నిద్రలను నిర్లక్ష్యం చేయొద్దు. టెన్షన్ ను వీడితేనే విజయం దరి చేరుతుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఉల్లాసం, ఉత్సాహంగా ఉండాలి. మనసును హాయిగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి. సమయం దొరికినపుడు మనసుకు సరిపడా విశ్రాంతిని ఇవ్వాలి. మనసు ఆధీనంలో ఉంటే 10 జి.పి.ఎ. మీ సొంతం అవుతుందని సూచించారు. అనంతరం డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి రచించిన క్షిప్రపంచాన్ని జయించండిలాఖి పుస్తకాన్ని ఆవిష్కరించి పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అనిల్ ప్రకాష్, రమేష్, రావుల గంగారాం గౌడ్, వై భాను ప్రకాష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ మహ్మద్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలని ఉల్లంఘించిన మంత్రులపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు నామినేషన్లు వేసే చివరిరోజు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద తీవ్ర ఉద్రిక్తతకు నెలకొంది. స్వతంత్ర అభ్యర్థిగా సర్దార్ రవీందర్ సింగ్ నామినేషన్ దాఖలు చేసి బయటికి వస్తున్న క్రమంలో



అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ సమర్పించడానికి పీసీసీ ప్రెసిడెంట్,మంత్రులతో కలిసి కలెక్టర్ కార్యాలయం లోపటికి వాహనాలలో వెళ్లారు. ఇది గమనించిన సర్దార్ రవీందర్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో రెండు వర్గాల కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు.పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. నామినేషన్ల ప్రక్రియ యదావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.సామాన్యులకు ఒక న్యాయం అధికార పార్టీ మంత్రులకు మరో న్యాయం అంటూ సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు.ఎన్నికల నియమాలని ఉల్లంఘించిన మంత్రులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.

# ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్స్

కరీంనగర్,ప్రభాతవార్త:

కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సోమవారం ముగిసింది.



ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ కి సంబంధించి మొత్తం 117 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.అందులో పట్టభద్రుల ఎమ్మెల్సీ కి మొత్తం 100 నామినేషన్లు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 17 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు... తెలంగాణ శాసన మండలిలో మూడు స్థానాలకు ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం ఫిబ్రవరి 3 (సోమవారం) నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.దీంతో ఒక గ్రాడ్యుయేట్, రెండు ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎన్నికలకు నామినేషన్లు అభ్యర్థులు సోమవారం వరకు దాఖలు చేశారు.ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది.అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీ కాగా ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది..

# కరీంనగర్ వార్త

# పారమితలో నాస్టాల్జియా వీడ్కోలు సంబరాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ (సి.బి.యస్.ఈ) పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము నాస్టాల్జియా అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల డైరెక్టర్ రశ్మిత జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.కార్యక్రమాన్ని




ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో అనేక సవాళ్ళను ఎదుర్కుంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచు కోవాలో తెలిపారు.సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను ,స్వీయ క్రమశిక్షణ , నియంత్రణ ఏర్పరుచుకున్నారు అని అన్నారు.విద్యార్థులు వారి పాఠశాల విద్యను పారమిత విద్యాసంస్థల్లో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు.అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం,నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా++ ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, వినోద్ రావు, రాకేష్, అనూకర్ రావు,వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, ప్రోగ్రాం ఇంఛార్జి సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలి

**-- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జరగబోయే గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని, బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్లకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను, ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ ప్రకారం రావాల్సిన నిరుద్యోగ భృతి రూ. 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం 56,000 బాకీ పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకున్న పట్టభద్రులు ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే తీవ్రంగా నష్టపోతారని, భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహరాజు, బింగి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బత్తిని నరేష్, భైరెడ్డి రమణారెడ్డి, తూర్పాటి రాజు, ర్యాకం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, మాజీ మండల అధ్యక్షులు జీడి మల్లేష్, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో గ్లోబల్ షోటొఖాన్ కరాటే దూ ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ చాటారు. 12 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ కేటగిరి కటాస్ లో ఎస్.కె షాదుల్లా బాబా గోల్డ్ మెడల్, 15 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో ఆరెంజ్ కేటగిరిలో కటాస్ జన్ను కావ్య గోల్డ్ మెడల్, 14 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో కటాస్ లో ఓ సన్నిహిత గోల్డ్ మెడల్, 8 సంవత్సరాల విభాగంలో అమ్మాయిల కేటగిరి కటాస్ లో హమేరా తస్లీ గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో వైట్ బెల్ట్ కేటగిరీ లో ఆదిత్య వర్ధన్ గోల్డ్ మెడల్, 11 సంవత్సరాలు ఎల్లో బెల్ట్ కేటగిరీలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో సిల్వర్ మెడల్, ఆరు గోల్డ్ మెడల్స్, ఒకటి సిల్వర్ మెడల్ ఈ కరాటే పోటీలలో పాల్గొని బహుమతులు సాధించారన్నారు. ఈ విద్యార్థులను హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, తెలంగాణ రిటైర్డ్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, టౌన్ ఎస్ఐ యూసుఫ్ అలీ, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్ హుస్సేన్, మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీమ్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఫ్రూట్స్ వ్యాపారి మొహమ్మద్ సలీం, న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ బి. రాజ్ కుమార్, డైరెక్టర్స్ గోపాల్, ఏం. వెంగళ రావు, గ్లోబల్ షోటోఖాన్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి తదితరులు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయ అష్టోత్తర కలశ పూజలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి దేవాలయం లో సోమవారం వేద



పండితులు అష్టోత్తర కలశ పూజలు శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశ పూజ ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, వేద పండితులు నందకిషోరాచార్యులు, శ్రీధర్ ఆచార్యులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం ముందు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న భక్తులు

### -- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### -- రోడ్డు నిర్మాణంలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లు

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు భక్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు శివరాత్రికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి అయినా చేపట్టిన రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదు దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ సైతం అలసత్వం వహిస్తున్నారని మున్సిపల్ అధికారులు కూడా ఏం పట్టించుకోవడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికి ఈ రోడ్డు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానికులు, ఇటు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని వెంటనే పరిష్కరించాలని కోరుకుంటున్నారు.



## అత్యుత్తమ ట్రైనర్ పర్ఫార్మర్ అవార్డు అందుకున్న సత్యరాజ్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

గంపా నాగేశ్వర్ రావు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ, ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ లో అత్యుత్తమ ట్రైనర్ పర్ఫార్మర్ అవార్డ్ ను హుజురాబాద్ కి చెందిన జర్నలిస్ట్ చిలుకమారి సత్యరాజ్ అందుకున్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 189వ బ్యాచ్ ట్రైనింగ్



హైదరాబాద్ లోని మినర్వా గ్రాండ్ స్టార్ హోటల్లో రెండు రోజుల పాటు నిర్వహించారు. అందులో పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్ మెంట్ స్కిల్స్ నేర్పించారు. ఈ ట్రైనింగ్ లో సత్యరాజ్ అత్యుత్తమ పర్ఫార్మర్ గా అవార్డును, సర్టిఫికెట్ ను ప్రముఖ మెజీషియన్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డర్ చొక్కాపు వెంకట రమణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన ఇంచార్జి కేవి సురేష్ కుమార్, త్రినాధ్ దాసరి, మెంటార్ శ్రీనిధి, కో ఆర్డినేటర్ మోహన్ పాటిల్ లకు, అలాగే నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధంరావూరి, ఇంపాక్ట్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వర్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలకు తెలిపారు. గత 28 సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఉచితంగా ఎన్నో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహిస్తుందని, తన వంతు సహకారంగా ప్రభుత్వ స్కూల్స్ లలో స్టూడెంట్స్ కి ఉచిత సేవలు అందించి సమాజానికి సేవ చేస్తానని సత్యరాజ్ తెలిపారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్ నగర్, భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలును రైల్వే అభివృద్ధి పనులతో ఆటంకం ఉందని రైల్వే అధికారులు అనాలోచిత నిర్ణయం వలన భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ 11 రోజులపాటు రద్దు చేయడం పట్ల ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించిన భాగ్యనగర్ ట్రైన్ ను యధావిధంగా నడిపించుటకు రైల్వే శాఖ అధికారిని ఆదేశించడం జరిగిందని తెలిపారు. నిర్ణయాన్ని హర్షిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు హర్షం వ్యక్తం చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడలో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల ఇంచార్జి ఎన్వీ సుభాష్ హాజరయ్యారు.






## గంజి వాగు బ్రిడ్జి పూర్తి నిర్మాణానికి మోక్షం ఎప్పుడు...?

### -- మండల సిపిఎం పార్టీ డిమాండ్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామ గంజి వాగు మీద చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు



బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి 90 లక్షల నిధుల ఎల్ఓసి టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పడంతో అప్పుడున్న చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. కానీ ఇంతవరకు మార్గ మధ్యలోనే ఆపేశారు. వర్షాలు పడి తాత్కాలికంగా వేసిన మట్టి కొట్టుకపోవడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందులు గురయ్యారు. పలువురు కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా నేను ఇప్పటి వరకు కోటి రూపాయలు పెట్టుబడి పెట్టాను అని, నాకు ఇంత వరకు ఒక్క రూపాయి కూడా రాలేదని, ఇంత వరకు నిర్మించిన బ్రిడ్జి బిల్లు నాకు ప్రభుత్వం సాంక్షన్ చేస్తే పూర్తి నిర్మాణం చేస్తానని కాంట్రాక్టర్ అంటున్నారు. ప్రభుత్వాల అలసత్వాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లకు సరైన సమయంలో బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్టర్లు, ఇప్పుడున్న పరిస్థితులలో ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ త్వరతగితన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### -- అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన బండారి రమేష్, ఐలవేన అఖిల్ తమ ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా అటు వైపు వెళ్ళిన పోలీసులకు ఎదురు కావడంతో ఎలాంటి అనుమతులు ఉన్నాయని విచారించగా లేవని తెలపడంతో ఆ ట్రాక్టర్లను పోలీసు కు స్టేషన్ కు తరలించి పై రెండు ట్రాక్టర్లతో పాటు యజమానులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలుంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

## మైనర్ బాలిక అదృశ్యం పై కేసు నమోదు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం మల్లా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఆదివారం రాత్రి ఇంటి నుండి వెళ్లి పోయిందని, సోమవారం రోజున చూసే వరకు లేక పోవడంతో తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదిక అందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-భూగర్భ జలాల సంచార నాణ్యత ప్రయోగశాల వాహనాన్ని పరిశీలించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో భూగర్భ జలాల సంచార నాణ్యత ప్రయోగశాల వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూగర్భ జలాల శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు కింద భూగర్భ జలాల నాణ్యత విశ్లేషణ కోసం సంచార నాణ్యత ప్రయోగశాల (మొబైల్ క్వాలిటీ ల్యాబ్ ఆన్ వీల్స్)ను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. రామగుండం పరిసర ప్రాంతాలు, ఎస్ఆర్ఎస్‌పి ఆయకట్టు ప్రాంతంలో భూగర్భ జలాల నాణ్యతపై అధ్యయనం చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలాల అధికారి



జి.లావణ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఎటిసి సెంటర్ భవన నిర్మాణాని నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

**-లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్**

**-ఐటిఐ ప్రాంగణంలో ఎటిసి సెంటర్ నిర్మాణ పనుల పరిశీలన**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఎటిసి భవన నిర్మాణ పనులను

నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లాకు వచ్చిన లేబర్, ఎంప్లాయి మెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్‌కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పూల మొక్క అందజేసి స్వాగతించారు. అనంతరం రామగుండం ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఎటిసి భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, 6 ట్రేడ్‌లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐకు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అన్నారు. అనంతరం ఎటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్‌తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ మొక్కలు నాటారు. ఈ పర్యటనలో ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఐటిఐ ప్రిన్సిపాల్ సురేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఓసిపి 3లో రక్షణ బృందం తనిఖీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 3ని రక్షణ బృందం సోమవారం తనిఖీ చేసింది. ప్రత్యేక రక్షణ చర్యల్లో భాగంగా ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌ల్లో ప్రమాదాల నివారణ, రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్షణ బృందం ఓసిపి 3ని తనిఖీ చేసి రక్షణ పరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ రక్షణ బృందంలో అధికారులు కె.చంద్రశేఖర్, జి.శ్రీనివాస్, పి.శైలేంద్ర కుమార్, కె.సమ్మయ్య ఉండగా, వారి వెంట ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, ఏరియా రక్షణాధికారి ఎస్.సంతోష్ కుమార్, ఓసిపి 3 మేనేజర్ భరత్ కుమార్, సర్వే అధికారి ఎస్.నర్సింగ రావు, రక్షణాధికారి శంభునాథ్ పాండే ఉన్నారు.

## జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రతిభ

గోదావరిఖని, ప్రభాతవార్త:



నర్సంపేటలోని ఎంఆర్ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన షటోకాన్ జపాన్ కరాటే దు ఇండియా హంబ్ నేషనల్ ఇన్విటేషన్ కరాటే 202425 టోర్నమెంట్‌లో గోదావరిఖనికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో హేమలత మహజి బంగారు పతకం, సునీహా సుల్తానా బంగారు పతకం, ఎం.ముక్తిశ్రీ బంగారు పతకం, బ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలో హేమలత మహజి బంగారు పతకం, ఎం.ముక్తిశ్రీ బంగారు పతకం, సునీహాసుల్తానా వెండి పతకం సాధించారు. అదేవిధంగా కలర్ బెల్ట్స్ కటాస్ విభాగంలో పి.రోహన్ వెండి పతకం, డి.అక్షిత్ రెడ్డి వెండి పతకం, ఐ.శివాన్ష్ బంగారు పతకం, కే.కార్తీక వెండి పతకం, డి.శ్రీవర్షిని వెండి బతకం, ఎం.కార్తీకేయన్ బంగారు పతకం, పి.మోహిత్ బంగారు పతకం, కీర్తి మహాజ్ వెండి పతకం, సిహెచ్.అశ్విన్ వెండి పతకం, ఎ.మనస్విని వెండి పతకం, సంయుక్త వెండి పతకం, టి.పవన్ కుమార్ వెండి పతకం, రిషి వరుణ్ వెండి పతకం, ఎండి.సుహన్ వెండి పతకం, పి శ్రీ రాజ్ వెండి పతకం, కలర్ బెల్ట్స్ కుమితి విభాగములో పి.రోహన్ వెండి పతకం, కీర్తి మహజి బంగారు పతకం, ఎం.కార్తికేయన్ వెండి పతకం, సంయుక్త బంగారు పతకం, ఎ.మనస్విని బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, కరాటే కోచ్ శ్రీనివాస్‌ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రటరీ ఎం.రమేష్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్స్ ఎస్.శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదీష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ వీరవిహార్, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ అభినందించారు.

## జాతీయ స్థాయిపోటీలకు ఉప్పరపల్లి విద్యార్థి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి బండారి రిషి జిల్లా, రాష్ట్ర స్థాయి అండర్ 19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు ఎస్ఐఎఫ్ఐ జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్రలో ఈ నెల 12 నుండి 16 వరకు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో విద్యార్థి పాల్గొని మరింత ప్రతిభ చాటాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రామగుండం నియోజకవర్గ నూతన కమిటీని సోమవారం గోదావరిఖనిలో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మానుపాటి స్వామి, ఉపాధ్యక్షులుగా రేవెల్లి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా సార్ల తిరుపతి, సహాయ కార్యదర్శిగా కుర్ర జంపయ్య, ప్రచార కార్యదర్శిగా రేవెల్లి ఓదెలు, కోశాధికారిగా మానుపాటి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి వారికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన వారు మాట్లాడుతూ ఎరుకల జాతి చైతన్యం కోసం ఎరుకల ప్రజా సమితి, ఎరుకల మహిళా సమితి బలోపేతం కోసం, ఎరుకల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లెపు సది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ రైలును యథావిధిగా కొనసాగించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

భాగ్యనగర్ రైలును యథావిధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం రామగుండం రైల్వే స్టేషన్ డిప్యూటీ మేనేజర్ సునీల్ కుమార్‌కు ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. భాగ్యనగర్ రాకపోకలు సాగించే రూట్‌లో ఎలాంటి మరమ్మతులు చేపట్టక పోయినా అకారణంగా రైలు రద్దు చేయడంతో సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతారని తెలిపారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో రైల్వేశాఖ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని, ఈ విషయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవ తీసుకోవాలని, సంబంధించిన రైల్వే అధికారులకు, మంత్రికి ట్విట్టర్‌లో ట్వీట్ చేసినట్లు తెలిపారు.

## డైరెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి నూతన డైరెక్టర్లుగా నియమితులైన డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లును హైదరాబాద్ సింగరేణి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా సింగరేణి డైరెక్టర్లుగా నియమితులైన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ జనక్ ప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు.

## ఘనంగా ఎంపీ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన కేక్‌ను కట్ చేసి నాయకులకు పంచారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను ఎంపీ గడ్డం వంశీకృష్ణ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దీటి బాలరాజు, నాయకులు మాలెం మధు, గోవర్ధన్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం వితరణ

..పాత శ్రీనివాస్ ను అభినందించిన ఎంఈఓ

**చొప్పదండి ప్రభాతవార్త** మండల పరిధిలోని ఆర్నా కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌలభ్యం కోసం లైన్స్ క్లబ్ సభ్యులు పాత శ్రీనివాస్ నీటి శుద్ధి యంత్రాన్ని వితరణగా అందజేయగా మండల విద్యాధి కారి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు ఈ మేరకు పాఠశాల ఉపాధ్యా యులు కానుగంటి రాజమోళి బాల్యమిత్రుడు లయన్స్ క్లబ్ చొప్పదండి మండల శాఖ సభ్యులు హిమవాణి పెస్టిసైడ్స్ ట్రేడింగ్ కంపెనీ పాత శ్రీనివాస్ తన జన్మదినం సందర్భంగాపాఠశాల విద్యార్థులకుగంటకు 50 లీటర్ల నీరుని శుద్ధి చేసే నీటి శుద్ధి యంత్రము 25 వేల విలువ గల దానిని అందజేశారు. ముఖ్యఅతిథిగా ఏం. బద్రేశం లయన్స్ క్లబ్ ఎస్.వి.డి. జి. కరీంనగర్ లయన్స్ క్లబ్ మండల శాఖ అధ్యక్షుడు మల్లేశం లయన్స్ క్లబ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ కే.జితేందర్ లయన్స్ క్లబ్ ట్రెజరర్ సత్యనారాయణ ,ప్రోగ్రాం చైర్మన్ టి.శ్రీనివాస్, క్యాబినెట్ సభ్యులు కే.ఆనందం ,వి.కృష్ణ హరిలయన్స్ క్లబ్ సభ్యులు,ఉపాధ్యాయులు లక్ష్మన్ కుమార్, రాజమోళి, గంగాధర్, హరిత, వెంకటేశ్వర్ రావు, శ్రీకాంత్, ప్రార్థన, అనిత, చంద్ర శేఖర్, విద్యార్థులు స్థానికులు కొండల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి బద్రేశం మాట్లాడుతూ దానగుణం అనేది అన్నిటికన్నా గొప్పదనిఎంత సంపాద్నిచినమనేది కాకుండా ఇంత ఇచ్చిన మనేది ముఖ్యం



అన్నారు, ఇంకా ఇలాంటి అవసరాలున్న తీరుస్తామని 10వ తరగతి లో అత్యధిక మార్కుల సంపాదించిన విద్యార్థులకు రూపాయలు 5000/ నగదు పారితోష్కాలను ఇస్తామని తెలిపారు

# కొండగట్టు అంజన్నకు బంగారు కిరీటాన్ని కానుకగా అందజేత

మల్యాల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారికి సోమవారం హైదరాబాద్ కు చెందిన ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ ఏ మహేష్ రెడ్డి రాగి రేకుపై బంగారు తాపడంతో 325 గ్రాములతో తయారుచేసిన కిరీటాన్ని అందజేశారు, అంతేకాకుండా గర్భలయ ద్వారంనకు కుడి, ఎడమవైపు ద్వారబంధనం కు 48 కి 500 గ్రాముల వెండి తొడుగులను కూడా కానుకగా అందజేశారు, వీటి విలువ దాదాపు కోటి



రూపాయలు ఉంటుందని అంచనా, కాగా శ్రీ స్వామివారికి ఆభరణాలను కానుకగా అందజేసిన సందర్భంగా ఆల అర్చకులు బంగారు కిరీటం తొడుగులను అర్చకులు ఆధ్వర్యంలో సంరక్షణ జరిపి, కానుకలను ఆలయం లోగల స్వామివారి మూలం విరాట్ కి కిరీటాన్ని తొలగించి అలంకరించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాగా కనుక అందజేసిన మహేష్ రెడ్డి కి ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి ,తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు,

# స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలి

స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎండగట్టాలి,
కార్యకర్తలు సమన్వయంతో ముందడుగు వెయ్యాలి,,
స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి,
పని చేసే ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం ఉంటుంది,
ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి

**తాడ్వాయి ప్రభాతవార్త (10ఫిబ్రవరి)** ఈరోజు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వ హించిన తాడ్వాయి మండల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరై మాట్లాడారు కాంగ్రెస్ ఇచ్చిన అమలుగాని ఆరు గ్యారంటీలు 420 హామీలను గ్రామాలలోని ప్రజలలో ఎండగట్టాలి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీని కుడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికలు ఏప్పుడు వచ్చిన అత్యధిక స్థానాలు విజయం సాధించేల కృషి చేయాలన్నారు. కస్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో మండల సమన్వయ కమిటీ సభ్యులు దుర్గం రమణయ్య, దిడ్డి మోహన్ రావ్, కాకా




లింగయ్య, రాంసాహాయం శ్రీనివాస్ రెడ్డి, రేగా నర్సయ్య, ముంద్రతి రాజమోళి, పాయం నర్సింగారావ్, కొండూరి నరేష్ మహిళా అధ్యక్షురాలు సోమా నాగక్క, జాగృతి అధ్యక్షురాలు పుర్రి స్వరూప, మహిళా నాయకు రాలు ఇర్ప విజయ, యూత్ అధ్యక్షులు కోట సురేష్ మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామాకమిటి అధ్యక్షులు ఉద్యమకారులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం

మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

*కొండమల్లేపల్లి, ప్రభాత వార్త ఫిబ్రవరి 10:*

కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం కొండమల్లేపల్లిలో జ్ఞానేశ్వర్ చిత్రపటానికిపూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఆయన పరా మర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......జ్ఞానేశ్వర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు.జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి



తెలియజేశారు. ఆయన వెంట కేసాని లింగా రెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరామ్, సత్యం, జోహార్ లాల్, వెంకటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్లశ్రీధర్ బాబును కరీంనగర్లో కలిశారు ఈ మేరకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ముట్యాల నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో కరీంనగర్ కు వచ్చిన మంత్రిని చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రిని కలిశారు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా అధికార ప్రతినిధి పెరుమర్ల గంగయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ జిల్లా నాయకులు తాళ్లపలి శ్రీనివాస్ గౌడ్ కడారి శంకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు

## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి విరాళం

*గంగాధర.. ప్రభాత వార్త*



గంగాధర మండల కేంద్రం లోని పురాతన మైన శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయం నాకు.చొప్పదండి నియోజకవర్గ సామాజిక వేత్త.తుడి లచ్చున్న ఆలయ అభివృద్ధి కొరకు 20016/రూపాయలు. ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తుడి లచ్చున్న కు శాలువా తో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు

## చిన్నారులను ఆశీర్వదించిన మాజి ఎమ్మెల్యే

*చింతపల్లి,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామానికి చెందిన గ్యార అమరేందర్, ప్రమీల దంపతుల చిన్నారులు అక్షిత,అక్షర,సాత్విక్‌ల నూతన పట్టు వస్త్రా లంకరణ కార్యక్రమం మండల కేంద్రంలోని కెవిఎస్‌వి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ బిఆర్ఎస్పార్టీ మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉజ్జిని కిషన్‌రావు,ఉజ్జిని కొండల్ రావు, పార్టీ నాయకులు పూల వెంకటయ్య,పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## రాజన్న క్షేత్రం... భక్త జన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు..

## టియుడబ్ల్యూజె హెచ్ 143 జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా

### - ఘనంగా సన్మానించిన జిల్లా జర్నలిస్టులు

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజె) హెచ్ 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ప్రకటించారు. ఆదివారం వేములవాడలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో జరిగిన మహాసభలో లాయక్ పాషాను జిల్లా జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో జర్నలిస్టుగా కొనసాగుతూ, జర్నలిస్టు సంఘాలలో జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, సంక్షేమం, అభివృద్ధిపై కృషి చేసి జర్నలిస్టు సమాజం మన్ననలను పొందిన లాయక్ పాషా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికవడం పట్ల సహచర జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు, వివిధ సంఘాల నాయకులు అభినందనలు ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా జర్నలిస్టులకు, సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, యూనియన్ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంఘం బలోపేతం కోసం, సభ్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, జర్నలిస్టు సమాజానికి ఆయన భరోసా కల్పించారు. మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శామీర్‌పేట జడ్పీహెచ్‌లో జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

*జనగామ రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

జడ్పీహెచ్ఎస్ శామీర్‌పేటలో జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ పరీక్ష ఎఫ్‌పీఎస్‌టీ జనరల్ సెక్రెటరీ బి.శ్రీనివాస చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ సైన్స్ అధికారి ఉపేందర్, గౌరవ అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.చలపతి రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి 12మండలాల నుండి 35మంది విద్యార్థులు, 30మంది గైడ్ టీచర్లు పాల్గొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు 40మార్కులకు ఆన్లైన్‌లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ప్రథమ బహుమతిని జడ్పీహెచ్ఎస్ ఏడునూతులకు చెందిన అబ్బాస్ పొందగా, ద్వితీయ బహుమతిని లింగాలఘణపురంకు చెందిన టీజీఎంఎస్ విద్యార్థి సి.హెచ్.సంధ్యన, తృతీయ బహుమతిని కొడకండ్ల లోని టీజీఆర్ఎస్ అండ్‌జూనియర్ కళాశాల విద్యార్థిని నాగవైష్ణవి పొందారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని ధర్మారం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై డాక్టర్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిపిఎంఓ ఇ.దేవుసింగ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందని, అశ్రద్ధ చేస్తే అంగవైకల్యం వచ్చే అవకాశం ఉందని అన్నారు. చర్మంపై రాగి రంగు మచ్చలు, స్పర్శ జ్ఞానం లేని ఎరుపు మచ్చలు ఉంటే ఎర్లీ స్టేజిలోనే ఆసుపత్రిలో చూపించుకోవాలని సూచించారు. దీనికి చికిత్స ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఎం.మురళీ నాయక్, టీచర్లు, ఎంఎల్‌హెచ్‌పి చందు, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కుంభమేళాకు వెళ్లి తిరిగి రాని లోకాలకు

### - కాశీలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై చికిత్స పొందుతూ కొనరావుపేట మండల వాసి మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త :



కుంభమేళాకు వెళ్లి తిరిగి రాని లోకాలకు వెళ్లాడు కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కదిరి శ్రీనివాస్ గౌడ్. కుంభమేళాకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కాశీలో కదిరి శ్రీనివాస గౌడ్ (50) ఒక్కసారిగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో అక్కడే అతన్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, సోమ వారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య మనీషా, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా కుంభమేళాకు వెళ్లిన కొనరావుపేట మండల వాసి బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా శ్రీనివాస్ గౌడ్ మృతదేహాన్ని కాశీ నుంచి వెంకట్రావ్‌పేట గ్రామానికి తీసుకు వస్తున్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

వేములవాడ, ప్రభాతవార్త.



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థిని మంచి మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని బిజెపి నాయకులు సుభాష్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని బీమేశ్వర గార్డెన్‌లో బిజెపి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఢిల్లీ విజయాన్ని ప్రేరణగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. తెలంగాణలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఉపాధ్యాయులు సమస్యల సత్వర పరిష్కారానికి బిజెపి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు గోపు బాలరాజు, మార్త సత్తయ్య, నాయకులు, కార్యకర్తలున్నారు.

## బీరప్ప ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు, కొడుముంజ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిగుర్ల పర్శరాములు, ఉపాధ్యక్షుడు వట్టేల బక్కయ్య, కుల సంఘం పెద్ద మనుషులు గుంటి పర్షయ్య, సెక్రెటరీ రాజం ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కదిరే రాజు ,కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కత్తి కనకయ్య, గుర్రం విద్యాసాగర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, శ్రీ కృష్ణ కురుమ యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



కరీంనగర్ పట్టణంలో మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్పోర్స్ డా.వూట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ,సీతక్క,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లతో కలిసి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సైకిలిస్ట్‌ను ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

*జనగామ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

సైకిలిస్ట్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. సంఘటనకు సంబంధించి జనగామ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.. సోమవారం ఉదయం దాసరి సత్యనారాయణ తన సైకిల్‌పై తన ఇంటివద్దనుంచి బచ్చన్నపేట–జనగామ హైవేలోని వెంకటేశ్వర రైస్‌మిల్ ఓబుల్‌కేశవాపూర బస్టాప్ వద్దకు రాగానే వెనుక నుంచి జనగామ నివాసి శ్రీనివాస్‌రెడ్డి అతివేగంగా, నిర్లక్ష్యంగా కారు డ్రైవ్‌చేస్తూ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈసంఘటనలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈసంఘటనపై మృతుడు కుమారుడు సంపత్ పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

### - 10మంది విద్యార్థుల గైర్హాజర్

### - 408మంది విద్యార్థుల హాజరు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఎనిమిదవరోజు సోమవారం స్పెల్ 2 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జరిగిన పరీక్షలో మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 408మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా సోమవారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 184విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు కాగా, పరీక్షలకు 182మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవ సెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 234మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు గైరాజరు కాగా, 226మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండు సెషన్‌లలో కలిపి 418మంది విద్యార్థులకు గాను 10మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 408మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ జనగామ, నర్మెట పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ప్లైయింగ్ స్క్వాడ్ కరుణాపురం, ఘన్‌పూర్, జఫర్‌గడ్‌లోని ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

## రాష్ట్రస్థాయి సూర్యనమస్కారాల పోటీలు..

### ప్రథమ బహుమతి పొందిన హాసిని..

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

సూర్య నమస్కారాలు పోటీలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిని హాసిని సాధించింది. ఆదివారం సిద్దిపేటలో జరిగిన శత సహస్ర సూర్య నమస్కారాలు రాష్ట్రస్థాయి పోటీలలో అండర్ 25విభాగంలో బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామానికి చెందిన హాసిని 1232 రౌండ్స్ సూర్యనమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి గెలుపొందింది. 11 ఏళ్లు ఉన్న బాలిక హాసిని సిద్దిపేట కేంద్ర విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతుంది. తల్లిదండ్రులు భార్గవి-గణేష్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరోవైపు యోగా శిక్షకుడిగా రాణిస్తూ తాను కూడా పోటీలలో పాల్గొని 760రౌండ్లు సూర్యనమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి 10వ స్థానంలో నిలిచారు. తండ్రీ కూతురు ఇద్దరు రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు మార్లు ముందంజలో నిలిచారు. అంతర్జాతీయస్థాయిలో రాణించడం తన లక్ష్యమని హాసిని వివరించారు. ఈసందర్భంగా ఆలింపూర్ మాజీ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్, కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతిభాస్కర్, కొడవటూరు దేవస్థానం కమిటీ డైరెక్టర్ మంతపూరి రాములు, గ్రామశాఖ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, పెదపాటి కరుణాకర్‌రెడ్డి, ఎండి నజీర్, పారుపల్లి పరమేశ్వర్, గ్రామస్తులు తండ్రి కూతురును అభినందించారు.

## 108అంబులెన్స్ తనిఖీ చేసిన క్లస్టర్ ప్రోగ్రాం అధికారూలు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను నల్గొండ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసిరుద్దీన్, జనగామ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ తనిఖీ చేశారు. సందర్భంగా అంబులెన్స్ పరికరాలను వాటి పనితీరును పరిశీలించి, అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రోడ్ ఆక్సిడెంట్లు, గర్భిణీలు, పాముకాటు వంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులెన్స్‌లను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఎల్లవేళల సేవ చేయాలని సిబ్బందికి సూచించారు.వేసవి కాలంలో రాబోయే ఎండవేడి, డీహైడ్రేషన్ గురించి తగిన సూచనలు సలహాలు తెలియజేశారు. మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు వినియోగించుకోవాలి అని తగినటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి శిరీష, పైలెట్ సురేష్‌లకు వివరించారు.

## ఏడుగురు రౌడీషీటర్ల బైండోవర్

చందుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చందుర్తి మండలంలోని ఏడుగురు రౌడీషీటర్లను సోమవారం అరెస్టు చేసి చందుర్తి తాహా సిల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు చందుర్తి ఇన్చార్జ్ ఎస్ హెచ్ ఓ అశోక్ కుమార్ తెలిపారు. అసిరెడ్డిపల్లికి చెందిన చింతం శేఖర్, బొల్లు శ్రీనివాస్, గంగుల శ్రీనివాస్, అల్లే రాజేందర్, తిమ్మాపూర్ కు చెందిన గంగిపల్లి గణేష్ మూడపల్లి గ్రామానికిచెందిన బండారి హనుమాన్లు గౌడ్, చందుర్తికి చెందిన బొల్లు మనోజ్ కుమార్ లను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వారిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి వదిలిపెట్టినట్లు చందుర్తి ఇన్చార్జి ఎస్ హెచ్ ఓ అశోక్ కుమార్ తెలిపారు.

## గిరిజన భవన్‌కు స్థలాన్ని కేటాయించాలి

### - జయంతి ఉత్సవాలకు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ఆహ్వానం

*జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్ లో ఫిబ్రవరి 15వ తేదీన నిర్వహించనున్న ఉత్సవాలకు అతిథులుగా హాజరుకావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ లకు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామలో గిరిజన భవన్ కు సంబంధించిన జీవో కాపి వచ్చి ఉన్నదని, వెంటనే స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈసందర్భంగా కలెక్టర్ త్వరలోనే గిరిజన భవన్‌కు స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ అజ్మీర స్వామినాయక్, కోశాధికారి దారవత్ శంకర్ నాయక్, డాక్టర్ బాలాజీ నాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్ నాయక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు లకావత్ నరేష్ నాయక్, యూత్ అధ్యక్షులు కొర్ర రాజేందర్‌నాయక్, కాలురామ్ నాయక్, బానోత్ నవీన్ నాయక్, భూక్యా వాసు నాయక్, బాణోత్ రవినాయక్, రమావత్ మీట్యా నాయక్, గూగులోత్ లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వాలపట్ల క్రియాశీలకంగా పనిచేయాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఈసందర్భంగా ప్రతీ ఒక్కరూ క్రియాశీలకంగా పనిచేసి మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేయించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీతారావు, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుకన్య మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌ను బలపరుస్తూ ప్రతీమహిళకు రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన పథకాలను వారికి వివరించే విధంగా పనిచేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికలల్లో మహిళలు రాణించాలని కోరారు. రాజకీయాల్లో మహిళలు అభివృద్ధి చెందాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి, బుట్రెడ్డి శ్రీలత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మున్నీబేగం, జిల్లా సెక్రెటరీ సక్కుబాయి, పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, జక్కుల రేణుక, పాలకుర్తి మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తారా, బచన్నపేట మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, పట్టణ మాజీ కౌన్సిలర్ వేమళ్ళ పద్మ, వార్డు అధ్యక్షురాలు ఉమ మహేశ్వరి, దేవేంద్ర,సుమతీ, ఉమా,రజియా,నవ్యశ్రీ, లక్ష్మీ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు. అనంతరంవ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేసి పదవులు పొందిన మహిళా నాయకురాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, డైరెక్టర్‌లు నామాల శ్రీను, భన్సీ నాయక్ పాల్గొని సన్మానించారు.

## ఫిట్నెస్‌లో నేషనల్ లెవెల్‌లో పాతకోటి నితిన్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

జూనియర్ బాడీబిల్డర్ బిల్డింగ్ ఫిట్నెస్‌లో నేషనల్ లెవెల్‌లో పాతకోటి నితిన్ ముడో ర్యాంక్ సాధించాడు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన నితిన్ ఆదివారం రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన జూనియర్ బాడీ బిల్డర్ బిల్డింగ్ ఫిట్నెస్‌లో నేషనల్ లెవెల్‌లో 3వ ర్యాంక్ సాధించారు. ఈసందర్భంగా అతడితో కోడూరు శివకుమార్‌గౌడ్ ఫోన్‌లో మాట్లాడుతూ అతిచిన్న వయసులో నేషనల్ లెవెల్‌లో మూడోర్యాంకు సాధించినందుకు గాను అతనిని అభినందించాడు. అలాగే కొన్నే గ్రామనికి పేరు తెచ్చినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. యువత నితిన్‌ను ఆదర్శంగా తీసుకుని మత్తు వ్యసనాలకు బానిసకాకుండా ఖాళీ సమయాల్లో ఇలాంటి జిమ్ము అలవర్చుకుంటే ఫిట్నెస్‌తో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. నితిన్ జనగామ పవర్ జిమ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన భవన్‌కు స్థలాన్ని కేటాయించాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :


గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్ లో ఫిబ్రవరి 15వ తేదీన నిర్వహించనున్న ఉత్సవాలకు అతిథులుగా హాజరుకావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ లకు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామలో గిరిజన భవన్ కు సంబంధించిన జీవో కాపి వచ్చి ఉన్నదని, వెంటనే స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.

# మంథని వార్త



## వివాహ నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు

మంథని ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి కుమారునీ వివాహ నిశ్చితార్థ వేడుకల్లో సోమవారం ఐటి మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, జిల్లా బిసి సెల్ కార్యదర్శి పర్షవేనా మోహన్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీసీ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రం

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ బీసీ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొటికారి కిషన్ జీ,సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంథని మున్సిపల్ పరిధిలో ఐదు గుంటల స్థల ఇచ్చేందుకు మున్సిపల్ పాలక వర్గం తీర్మానం చేశారని, అంతకు పూర్వం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల కేటాయించారని, ఆ నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, నాయకులు కుడుదుల వెంకన్న, తదితరులు ఉన్నారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముత్తారం కాంగ్రెస్ నేతలు

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మాజీ జడ్పిటిసి సభ్యులు నాగినేని జగన్మోహన్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లిని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కలుపుతూ అప్పటి ప్రభుత్వం జీవో తీసుకు వచ్చిందని, దీంతో ముత్తారం మండలంలోనే శాత్రాజుపల్లిని ఉంచేలా చూడాలని గ్రామస్తులు చేసిన విజ్ఞప్తితో ప్రభుత్వం నుంచి ప్రత్యేక జీవో జారీ చేయించినందుకు హర్షం తెలియజేస్తూ గ్రామస్తుల పక్షాన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.



# ధర్మపురి వార్త

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం




ఎండపల్లి ,ప్రభాతవార్త: ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొమ్ము రాంబాబు, మండల అధ్యక్షుడు రావు హనుమంతరావు అన్నారు, మండలంలోని ప్రెస్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ విస్మరించిందని, హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మోసపూరిత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని ప్రతి పథకంలో మెజార్టీ ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అందడం లేదని,ప్రజలు చీకో దుతున్నారని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు మండి పడుతున్నారని,ఇటీవల కుల గణన సర్వేలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని ,మండి పడ్డారు, రాబోయే ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, యువకులు, ఉపాధ్యాయులు సమస్య పరిష్కారం కొరకు బిజెపి పార్టీకి ఓటు వేసి మా అభ్యర్థులను గెలిపించి, కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రవి ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం కార్యకర్తలు దర్శనాల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ నామినేషన్

### -తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

గొల్లపల్లి ప్రభాతవార్త : కరీంనగర్ ,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రెండు సెట్లను సోమవారం రోజున వేలాదిమంది బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి గొల్లపల్లి మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. గొల్లపల్లి మండలంలోని రావల్లి గ్రామానికి చెందిన డా" సుంకిసాని రాజుసుమన్ రావు వృత్తిరీత్యా ఫిజియోథెరపీ వైద్యుడు హైదరాబాదు మలక్పేటలోని యశోద ఆసుపత్రిలో సేవలందించారు. 11 సంవత్సరాలుగా రాష్ట్ర ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న క్రమంలో తెలంగాణ సాధించడంలో తన వంతు గా ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ రైతు బిడ్డగా రైతుల బాగోగులు తెలిసిన ఆయనను గొల్లపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ గా చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జగిత్యాల జిల్లా ఫ్యాక్స్ చైర్మన్ ల ఫోరమ్ అధ్యక్షుడిగా బిఆర్ఎస్ పార్టీలో కీలక నాయకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ కవిత లకు నమ్మిన బంటుగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో ఉన్న వారితోపాటు, డాక్టర్లతో, పట్టభద్రులతో సత్సంబంధాలు కలిగి ఉన్న



ఆయన లక్కు పైగా పట్టభద్రుల ఓట్లను నమోదు చేపించడంతో గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్త విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పట్టభద్రుల సమస్యల కోసం శాసనమండలిలో గళం విప్పి పోరాడుతానని అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ రాజుసుమన్ రావు కోరారు

## దళితులు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :



దళితులు పారిశ్రామిక రంగంలో అడుగిడి ఉపాధి అవకాశాలు పొందుతూ ఇతరులకు ఉపాధి కల్పించాలని డిక్కి జిల్లా సమన్వయకర్త నల్ల శ్యాం అన్నారు. గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిక్కీ జగిత్యాల జిల్లా సమన్వయకర్త నల్ల శ్యామ్ మాట్లాడుతూ దళితులు, నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాలలో ప్రవేశించి వారికి తగిన ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసుకొని పలువురికి ఉపాధి కల్పిస్తూ పారిశ్రామికవేత్తగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలనుకునే వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. అనంతరం వెంగలాపూర్ మాల సంఘం అధ్యక్షుడు బొంకంటి రవి ఆధ్వర్యంలో నల్ల శ్యాంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేందర్, లక్ష్మీనరసయ్య చేర్ల గంగయ్య, గాదం కొండయ్య, తిరుపతి ,లచ్చయ్య, బంద్ర శంకరయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఆపదలో అండగా అడ్లూరి

### -2.5 లక్షల ఎల్ఓసి అందజేత

ఎండపల్లి ప్రభాతవార్త: మండలంలోని కొండాపూర్ కు చెందిన గుమ్మడి శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈవిషయం స్థానిక నాయకులు ద్వారా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స కోసం రూ. 2.5 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. కాపీని బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, శైలేంధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కాగా నిరుపేదలమైన మాకు చికిత్స కోసం 2.5 లక్షల ఎల్ఓసి మంజూరు చేసిన ,ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని, అలాగే వెంటనే స్పందించిన పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులకు సోదరుడు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధర్మారం మండల కేంద్రంలో ఘనంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ధర్మారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కేకు కట్ చేసి, అనంతరం మాట్లాడుతూ పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నాను, అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ధర్మపురి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యశోద అజయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి జనార్దన్, ఒరెం చిరంజీవి, దేవి కిషోర్, దేవి అఖిల్, పొన్నవేని స్వామి, బొంగని సత్తన్న, కంసాని ఎల్లయ్య, తుమ్మల తిరుపతి, జేరిపోతుల రజినీకాంత్, జేరిపోతుల కిరణ్, పొన్నం కిట్టు, కుమార్, గొడుగు బన్నీ, శేఖర్, కాక అభిమానులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అనంతరము పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.

## అర్చకునిపై దాడి అమానుషం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగ రాజన్ పై జరిగిన దాడి అమానుషమని గంభీరావుపేట గ్రామ పురోహితులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ అన్నారు. జిల్లా అర్చక సంఘం పాలకవర్గంతో కలిసి సోమవారము దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు మునుముందు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, గౌరవ అధ్యక్షులు కొండమాచార్య, వేములవాడ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత శర్మ, సీతారాములు, ఉపాధ్యక్షులు బిట్టుకూరు గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, కోశాధికారి కందాళై వెంకటరమణాచార్యుల తోపాటు పలువురు పాల్గొన్నారు

## జాతీయ సమైక్యత శిబిరానికి ఎంబిఎ విద్యార్థి ఎంపిక



గోదావరిఖని, ప్రభాతవార్త.: గోదావరిఖనిలోని యూనివర్సిటీ పిజి కళాశాలలో ఎంబిఎ ద్వితీయ సంవత్సర చదువుతున్న జాతీయ సేవా పథకం వాలంటీర్ దినేష్ బెంగళూరులో జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రమాకాంత్ తెలిపారు. ఈ జాతీయ సమైక్యత శిబిరం ఈ నెల 11 నుండి 17 వరకు బెంగళూరులోని శేషాద్రిపురం ఫస్ట్ గ్రేడ్ కళాశాలలో జరగనుందని తెలిపారు. ఈ జాతీయ సమైక్యత శిబిరంలో శాతవాహన యూనివర్సిటీకి చెందిన వివిధ వాలంటీర్లు తెలంగాణ సంస్కృతిక కళారూపాలను ప్రదర్శించనున్నారని తెలిపారు. గోదావరిఖని పిజి కళాశాలకు చెందిన దినేష్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికవ్వడం పట్ల శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవికుమార్, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఈ.మనోహర్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు డాక్టర్ సురేష్ కుమార్, రమేష్ రెడ్డి, అజయ్, డాక్టర్ రవి, యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై.ప్రసాద్ అభినందించారు.

# పట్టభద్రులకు అండగా కాంగ్రెస్

**-బిఆర్ఎస్,బిజెపి మధ్య లోపాయికారి ఒప్పందం**

**-ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పట్టభద్రులు ఆలోచించి ఓటేయండి**

**-ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,ప్రభాతవార్త:





పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో, బిఆర్ యస్ పార్టీ కేసీఆర్ లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అన్నీ కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కరీంనగర్ లో నామినేషన్ దాఖలు చేశారు. భారీ ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు, డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల నడుమ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది... ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, మెదక్,నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు అండగా నిలుస్తోందని తెలిపారు..కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని తెలిపారు.కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలిస్తే,సీఎం రేవంత్ రెడ్డి నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ రూపాయి కూడా తీసుకు రాలేదని ఆరోపించారు. బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నలుగురు ఎంపీలు సమాధానం చెప్పాలన్నారు.. కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందన్నారు.. నాలుగు జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పట్టభద్రుల విద్యావ్యవస్థను మార్పు చేస్తున్నామని అన్నారు.

పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.కాంగ్రెస్ అర్బన్ నక్షలైట్లను ప్రోత్సహిస్తుందంటూ బీజేపీ చేసిన ఆరోపణలను తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక పార్టీ అని గుర్తుచేశారు.మతతత్వ పార్టీ బీజేపీని ఓడించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ గా అందిస్తానన్నారు.జీవన్ రెడ్డి తనకు రోల్ మోడల్ అని, ఆయన స్ఫూర్తితో పని చేస్తానని తెలిపారు. సింగరేణి లో మైనింగ్, ఆదిలాబాద్ లో గిరిజన యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పిస్తానని చెప్పారు. బీజేపీ మతతత్వ పార్టీ అని, బీజేపీ అభ్యర్థి అజ్ఞాని అని ఆరోపించారు. ఈ ఎన్నికలు జ్ఞానికి,అజ్ఞానికి జరుగుతున్న పోటీయేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ,ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఏడాది గడిచినా నెరవేర్చలేదు

**- సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్షలు పక్కన పెట్టాలి**

**- మాజీ సీఎం కేసీఆర్ పాలన ఐఫోన్ లాంటిది**

**- సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చైనా ఫోన్ లాగా ఉంది**

**- ఎమ్మెల్సీ కవిత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని ఇప్పటికి ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదనీ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో నీ బి ఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించింది .సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మహిళకు అవసరమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి 100శాతం పూర్తి చేశారని పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రైతాంగానికి నీరు ఎంతగానో ఉపయోగపడు తుందని నేడు సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీరు వినియోగించుకునేలా కార్యచరణ రూపొందిం చాలని పేర్కొన్నారు...కేసీఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే... రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉందనీపేర్కొన్నారు..ఐఫోన్ కు, చైనా ఫోన్ కు ఎంత తేడా ఉంటదో... కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అంత తేడా ఉందని పేర్కొన్నారు..చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది... కానీ సరిగ్గా పనిచేయదు..అని అన్నారు..మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి..మమ్మీ పెడుతున్నాను..ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదు అని మండిపడ్డారు.. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించారని అందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన క పోవడం ఏమిటని ప్రశ్నించారు .స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు కారణం ఏమిటి తెలుపాలన్నారు..బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమే..మనీ అన్నారు..బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలి. ఎందుకు జరపడం లేదన్నారు..42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదు..అన్నారు..మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలి..అన్నారుతప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోంది ఇది సంబంధించిన కాదని పేర్కొన్నారుసీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలి అని అన్నారు52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారు అన్నారుకానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోంది ఇది సరికాదు అన్నారు ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంటును తప్పుదోవపట్టిం చారు పేర్కొన్నారుస్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందిఎండిపోయిన పోలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారు .ఎండిన పంటపొలాలను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితికేసీఆర్ పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదురైతులను నీళ్లించే తెలివి లేదు కాంగ్రెస్ ప్రభుత్వానికిరాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలిఆడపిల్లలు స్కూటీలు, మహిళలకు 2500 ఏమయ్యాయి ?మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందిరేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారు. తగిన సమయంలో బుద్ధి చెబుతారుఅర్హులకు వెంటనే ఇళ్లు ఇవ్వాలిరేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ?రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదు ఎందుకు కాలేదని తెలుపాలని పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారు తగిన గుణపాఠం ఎదుర్కొంటారని పేర్కొన్నారుఅయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదు వారుఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందనీ ప్రజలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ప్రజలే సమాధానాలు చెప్తారని పేర్కొన్నారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల రమణ, బి పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాజీ జెడ్పి చైర్మన్ బావ వసంత సురేష్ బాబు రెడ్డి నాయకులు ఓరుగంటి రమణారావు, గట్టు సతీష్, దయ్యాల మల్లారెడ్డి, రాజన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పది పరీక్షల్లో జిల్లా నుంచి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పిఎం శ్రీ పాఠశాలలపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రాబోయే నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మన జిల్లా నుంచి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని, పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షలకు సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం శ్రీ పాఠశాలల పై సంబంధిత అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా) కింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశిత అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని, పెద్దపల్లి జిల్లాలో ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పీఎం శ్రీ క్రింద 2 విడతలలో మొత్తం 16 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని, వీటిలో నిర్దేశిత మొదటి దశ అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద పాఠశాలలకు వచ్చిన నిధులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అకాడమిక్ పరంగా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులను, సి కేటగిరి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను ఒకటికి రెండుసార్లు వారిచే పునరావృతం చేయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



కరీంనగర్ పట్టణంలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీ సోమవారం జరిగింది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రబాకర్, జూపల్లి కృష్ణా రావు, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుసోమవారం రోజున కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రాబోయే యాసంగి 202425 యొక్క వరిధాన్యం కొనుగోలు సంబంధించిన సన్నద్ధతపై అదనపు కలెక్టర్ బి. ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమర్థవంతమైన ప్రణాళిక రూపొందించి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు పారదర్శకంగా కొనసాగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, వివిధ జిల్లా స్థాయి శాఖాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. పంచాయితీ అధికారి అనిల్ రెడ్డి, ఏపీవో సదానందం,పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.